

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

దసరా శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 10 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 196 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru




BLUE HORIZON MOVIE FACTORY
విజయదశమి శుభాకాంక్షలతో
18న విడుదల
A PRAVEEN JETTI Film
-1995-
STORY, SCREENPLAY, DIRECTION
PRAVEEN JETTI
PRODUCERS
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU), Smt PITLA VIJAYA LAKSHMI
DOP: ARE SANDEEP MUSIC: SAI SRINIVAS EDITING: PANDU
DANCE: KARIA NANDA, MAHESH FIGHTS: VIOLENT VELU
SUCHIN CINEMAS LLP


KROSSWIRE KREATIONS
A FILM BY
KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
FROM TEAM REWIND
IN THEATERS
OCTOBER
18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK
HISTORY LEADS TO
DEADLY
MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా
శుభాకాంక్షలు
THE OBSERVER IS OBSERVED
ADITYA MUSIC


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH ENTERTAINMENT LLP
దసరా
శుభాకాంక్షలు
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY
RAMESH CHEPPALA
PRODUCED BY
VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE
OCTOBER
25
IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


SMT. CHINTA VARALAXMI PRESENTS
KA PRODUCTIONS
దసరా
శుభాకాంక్షలు
SCAN THE QR CODE
TO WATCH TEASER
KIRAN ABBAVARAM



SVM SRI VEDAKSHARA MOVIES
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA
MURALI KRISHNA CHINTALAPATI
PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ
రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH
PRODUCED BY CHINTHAPALLI RAMARAO (SE)


దసరా
శుభాకాంక్షలు
THE DESTROYER
RAJ THALLURI
DR. LAKSHMANA RAO BIKKALA, DR. PRAVEEN REDDY


GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR
GLIMPSE
దసరా
శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
దసరా శుభాకాంక్షలు
శనివారం | 12-10-2024 | పేజీలు: 10 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 | సంచిక (Issue) : 196 | వరంగల్
శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం, తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51
Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

మహిషాసుర మర్ధినిగా భద్రకాళి



వరంగల్ కల్చరల్, అక్టోబరు 11: ఆధ్యాత్మిక నగరంగా కొలువదీరిన ఓరుగల్లు నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారానికి తొమ్మిదో రోజుకు చేరు కున్నాయి. మహిషాసురమర్ధిగా భద్రకాళి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. నవరాత్రి కల్పాన్ని అనుసరించి అమ్మవారిని సర్వభూపాల వాహనంపై ఊరేగించారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన నవరాత్రుల యాగాలను, హోమా లను పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఐఏఎస్ అధికారి అమయ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకు న్నారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, సేవాకర్తలు అమ్మవారిని దర్శించుకోగా ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు

మిగతా 6వ పేజీలో..

సంతలు లేక చింతలు

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్థలాల కొరత
- కొత్తగా 60 సంతల ఏర్పాటుకు నిర్ణయం
- ఒక్కటి కూడా ఏర్పాటు కాని వైనం
- ఇబ్బందులు పడుతున్న కొనుగోలుదారులు, రైతులు

వివరాలు 6లో..

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్6),భవనం సంఖ్య 02,బోరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది భాగాలలో దేనినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేది: 24-10-2024 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.3-161,మెయిన్‌రోడ్,భూపాలపల్లి,జయశంకర్ భూపాలపల్లి జిల్లా-506169.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
BHPLEPJ2401030007	BHAGYALAXMI DAIGA	BHPLEPJ2404270005	MUNDRATHI KARTHIKEYAN
BHPLEPJ2404100009	KODURI SHIVAKUMAR	BHPLEPJ2404300013	RAKESH NEDURI
BHPLEPJ2404110012	BAYYA KAVITHA	BHPLEPJ2312110024	RAJAKKA BANDARI
BHPLEPJ2404110003	KODURI SHIVAKUMAR	TBHUPPJ2404250001	DILIP KUMAR AMBALA
BHPLEPJ2401130010	CHOWDARI ILAIAH	TBHUPPJ2404300001	PURNACHANDAR
BHPLEPJ2404250007	SADALA BIKSHAPATHI		
BHPLEPJ2401270007	KOMARI LAXMAN		

వేలం వేయు తేది: 24-10-2024 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.2-121,1వ అంతస్తు,పాలకుర్తి రోడ్,స్టేషన్‌ఘన్‌పూర్,జనగాం జిల్లా-506143.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GHNPRPJ2401050004	SAROJA GUGULOTH	GHNPRPJ2404270001	RENUKA GATTU
PLKTYPJ2401080012	ELLAIH PANMATINTI	GHNPRPJ2404290004	RAJU PENDYALA
GHNPRPJ2404110003	LAXMAN LAKAVATH	PLKTYPJ2402010005	SAYYAD MIYA SHEK
PLKTYPJ2404270006	YAKAIAH THUDI	GHNPRPJ2403130004	RAMAGUNDAM AJAY

వేలం వేయు తేది: 24-10-2024 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.2-5-6/2,నెహ్రూపార్క్ రోడ్,జనగాం జిల్లా-506167.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
JNGONPJ2404130009	GUGULOTHU SRINIVAS	JNGONPJ2404290007	RAMAKRISHNA GODDETI
JNGONPJ2404180002	VIKAS CHITTEMALLI	JNGONPJ2404290008	RAMAKRISHNA GODDETI

వేలం వేయు తేది: 24-10-2024 వేలం వేయు చిరునామా: 2-3-88,బొడ్లా మధుసూధన్ రావు హాస్పిటల్ ప్రక్కన,రామమందిర్ రోడ్ దగ్గర ,మహబూబాబాద్-506101.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MABOBPJ2401170012	VANTHADAPULA HARISH	MABOBPJ2404260004	LAKAVATH RAVINDAR
MABOBPJ2404250003	MANDULA GANESH		

వేలం తేది: 24-10-2024 వేలం చిరునామా:2-2/3-1,1ST FLOOR, PALLAVI MEDICAL & GENERAL STOERS, MAIN ROAD, MULUGU 506343

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MLUGUPJ2401030017	MALLAIAH ALLAM	MLUGUPJ2404200008	PINNINTI LATHA
MLUGUPJ2404040005	CHINNA BIKSHAPATHI ABBARABOINA	MLUGUPJ2404220005	GUNDE SHYAM
MLUGUPJ2401060006	DEVENDERRAO ERRABELLI	MLUGUPJ2401230009	RAVULA SWARUPA
MLUGUPJ2401190014	BHUKYA RAJITHA	MLUGUPJ2401240008	BOYINI GOPI
MLUGUPJ2404190009	PENDYALA MAHENDER	MLUGUPJ2404300014	VEERAGONI SURESH
MLUGUPJ2404200023	MOTLAPELLI KISHORE	TMULUPJ2404160001	BANITH YAKUB
		TMULUPJ2404170001	ARUN KUMAR
		TMULUPJ2404270001	PALAVENI AILAIAH

వేలం వేయు తేది: 24-10-2024 వేలం వేయు చిరునామా: 7-89,మొదటి అంతస్తు,ప్రదాన రహదారి,అంబేద్కర్ సెంటర్,నర్సంపేట,వరంగల్ -506132.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
NRSM1PJ2403110020	CHENNA SHIVA		

వేలం వేయు తేది: 24-10-2024 వేలం వేయు చిరునామా: 20-302 నుండి 304/B,మొదటి అంతస్తు,ప్రదాన రహదారి,పర్కాల,వరంగల్ జిల్లా -506164.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CDPRKPJ2404040005	THANDRA PRAVEEN	CDPRKPJ2404280004	KODARI NAGARAJU
CDPRKPJ2404130001	RENUKUNTLA SADANANDAM	CDPRKPJ2404290003	PONNALA SONY
CDPRKPJ2404130003	CHERI SUMAN	CDPRKPJ2404290017	GOLLENA SAMPATH
CDPRKPJ2404180001	KANNOJU SHARATH	CDPRKPJ2401290008	BAIKANI MOGILI
CDPRKPJ2404220007	KANNOJU SHARATH	CDPRKPJ2404300010	ALAGONDA THIRUPATHI
CDPRKPJ2404220006	PEMBARTHI HARISH	CDPRKPJ2404300009	ALAGONDA THIRUPATHI

వేలం వేయు తేది: 24-10-2024 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.16-207, 2వ అంతస్తు,R&Bగెస్టహౌస్ ఎదురుగా,మెయిన్‌రోడ్,తొర్రూర్,వరంగల్ జిల్లా-506167.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
THRURPJ2404300002	THANGELLAPALLI SAIVAMSHI		

వేలం. తేది: 25-10-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.1-8-588,3 వఅంతస్తు,వైష్ణవి హీరో హొండా షోరూమ్ పైన, నక్కలగుట్ట, హన్మకొండ.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
WRNPTPJ2404130003	ELIKATTE YAKAIAH	WRNPTPJ2404270006	SEENAPELLY AMALA
KZIP1PJ2404150001	SILIVERU SUDHEER KUMAR	KZIP1PJ2404290008	RAVINDRA BABU JODIMUNTHALA
WRNPTPJ2404160011	MEDA POOLA	WARN2PJ2404300020	ZUBERIA TASLEEM
WRNPTPJ2401220008	Pendli Naresh	WRNPTPJ2403130004	ARURI SAMPATH KUMAR
WRNPTPJ2404230001	BODDUPELLY SRIKANTH	WARN1PJ2404150002	SIRIGIRI SAMMAIAH
WRNPTPJ2404260005	DHUPPELLI NAGAMANI	WRNL3PJ2401240001	SHIVARATRI RAVI
WARN2PJ2404270018	SYED AFTHAB HUSSAIN		

వేలం వేయు తేది: 21-10-2024 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.16-207, 2వ అంతస్తు,R&Bగెస్టహౌస్ ఎదురుగా,మెయిన్‌రోడ్,తొర్రూర్,వరంగల్ జిల్లా-506167.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MARPDPJ2404030010	MADDI UPENDRA	MARPDPJ2401200002	BICHU MOODU
MARPDPJ2401030004	BANOTHU MALUSOOR	MARPDPJ2401200011	MACHERLA LAKSHMI
MARPDPJ2401090001	VENKANNA KOTHAPALLI	MARPDPJ2404230004	KOTA UPENDAR
MARPDPJ2404100017	BHASHAPANGU RAMESH	MARPDPJ2404250001	UPENDER DESHOJU
MARPDPJ2401110006	SAIDULU KODI	MARPDPJ2404290012	RAJU BANOTHU
MARPDPJ2401130001	ISLAVATH PAPALAL	MARPDPJ2404300006	AMARSINGH AJMEERA
MARPDPJ2404130010	RAJU BANOTHU	MARPDPJ2404300012	SRIJANA JEEDI
MARPDPJ2404180009	BANOTH NANU	MARPDPJ2402010001	JINAKA KRANTHI KIRAN
MARPDPJ2404190001	ISLAVATH CHARAN	MARPDPJ2403130003	MADHUKAR REDDY BALNE

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ ఎం సురేష్ కుమార్ ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 12.10.2024
స్థలం: వరంగల్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



జమ్మి పూజ (ఫైల్)

దసరా వచ్చిందయ్యో..

- విజయదశమి వేడుకలకు రంగం సిద్ధం
- సరదా పండుగకు ముస్తాబైన ఉమ్మడి జిల్లా
- రావణాసుర వధ ఘట్టాలకు ఏర్పాట్లు పూర్తి
- రంగలీల మైదానం, సిద్ధేశ్వరగుడి ప్రాంగణంలో వేడుకలు
- దహనం కానున్న 50 అడుగుల ఎత్తైన రావణ ప్రతిమలు
- కొనుగోళ్లతో సందడిగా మారిన నగర మార్కెట్లు

6



ఆయుధ పూజ (ఫైల్)



రాజు (ఫైల్)



అన్వేష్(ఫైల్)

పండుగ పూట విషాదం

- చెట్టును ఢీకొట్టిన బైక్
- ఇద్దరు యువకుల దుర్మరణం
- రాయపర్తి మండలం వాంకుడోతు తండాలో ఘటన

2

ఆర్టీసీ కార్మికుల అరిగోస..

- అదనపు డ్యూటీలతో అనారోగ్య సమస్యలు
- మహాలక్ష్మి పథకంతో అధిక పనిభారం
- సిక్ లీవులు ఇవ్వకపోవడంతో ఆందోళన
- పట్టించుకోని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు

6



విజయదశమి శుభాకాంక్షలు

అవగాహనతోనే 'ఆర్థరైటిస్'కు చెక్

◆ వ్యాధిని నిర్లక్ష్యం చెయ్యొద్దు ◆ సకాలంలో వైద్యంతో కీళ్లనొప్పులు మాయం — నేడు ప్రపంచ ఆర్థరైటిస్ డే

- రుమటాయిడ్ ఆర్థరైటిస్
- ఎస్.ఎల్.ఈ
- సోరియాటిక్ ఆర్థరైటిస్
- వాసుక్యులైటిస్
- యాంకిలోసిస్ స్పాండిలైటిస్



ఆర్థరైటిస్ పై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరము అక్టోబర్ నెలలో ఆర్థరైటిస్ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది.

ఆర్థరైటిస్ అంటే ఏమిటి?
మన శరీరంలోని రోగ నిరోధక శక్తి యొక్క లోపాల వలన వచ్చే సమస్యలే "ఆర్థరైటిస్" అంటాము. మన సొంత కణాలను గుర్తించకపోగా వాటిపైనే ఈ రోగనిరోధక శక్తి పనిచేయడం వలన కీళ్లు, కండరాలు మరియు ఇతర అవయవాలు ఈ ఆర్థరైటిస్‌లో దెబ్బతింటాయి.

ఆర్థరైటిస్ గుర్తించడం ఎలా?
ఎ) కీళ్ల నొప్పులు లేక కీళ్ళ వాపులు నెల రోజుల కంటే ఎక్కువగా ఉన్నట్లయితే అది ఆర్థరైటిస్ కావచ్చు.
బి) నిద్రలేవడంతోనే కీళ్లనొప్పులు లేక కీళ్లు బిగుసుకు పోవడం అవి అరగంట నుంచి గంట పాటు ఉండడం వీటి ముఖ్య లక్షణం.

వైరల్ జ్వరాలు (డెంగ్యూ, చికున్‌గున్యా) ఆర్థరైటిస్‌కు దారి తీస్తాయా?
కొన్ని వైరస్‌లు ముఖ్యంగా ఆల్ఫా వైరస్‌లు(డెంగ్యూ, చికున్‌గున్యా) కోవకు చెందినవి. జ్వరంతో పాటు తేలికపాటి నొప్పుల నుంచి ఆర్థరైటిస్ వరకు దారితీసే అవకాశం ఉంటుంది.ఈ కీళ్ల సమస్యలు కొన్ని వారాల నుంచి నెలల వరకు ఉండే అవకాశం కలదు.

రుమటాలజీ సమస్యలు ఉన్నవారు వివాహం చేసుకోవచ్చా? వివాహం తరువాత సంతాన సమస్యలు వస్తాయా?
సరైన మందులు సకాలంలో వాడటం ద్వారా వ్యాధిని నియంత్రించినవారు వివాహం చేసుకోవచ్చు. వివాహం తర్వాత సంతాన సమస్యలు రావు. కానీ కొన్ని రుమాటిక్ సమస్యలు ముఖ్యంగా ఎస్ఎల్ఈ ఉన్నవారికి రోగ తీవ్రత తక్కువగా ఉన్నప్పుడే సంతానానికి ప్లానింగ్ చేసుకోవచ్చు.

ఆర్థరైటిస్ వాడే ట్రీట్ మెంట్‌లో స్టెరాయిడ్స్ ఉంటాయా?
రుమటాయిడ్ సమస్యలు నియంత్రించే ప్రక్రియలో అవయవాలను (ఊపిరితిత్తులు, గుండె, లివర్, కిడ్నీ, కళ్లు) కాపాడుకొనుటకు కొంత వరకు ఈ స్టెరా యిడ్స్ వాడుకోవచ్చు. కానీ సంబంధిత రుమటాలజీ డాక్టర్ పర్యవేక్షణలో వారి సలహా మేరకు ఈ మందులు వాడినట్లయితే ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.



డా. రాజేశ్వర్ రెడ్డి గూడ, యం.డి., కన్సల్టెంట్ రుమటాలజిస్ట్, మేధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.
Cell: 7799788066

Advt

ట్రాన్స్‌జెండర్‌లకు ఉపాధి హామీ

న్యూశాయంపేట, అక్టోబర్ 11: ట్రాన్స్‌జెండర్‌లు గౌరవ ప్రదంగా జీవించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ట్రాన్స్‌జెండర్‌లను ఇటీవల రాష్ట్రప్రభుత్వం హైదరాబాద్‌లో ట్రాఫిక్ వలంటీర్‌లుగా నియమిస్తామని ప్రకటించగా.. ప్రస్తుతం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉపాధిహామీ పని కల్పించాలని ఉత్తర్వులు జారీ చేయడంతో ట్రాన్స్‌జెండర్‌ల జీవితాల్లో వెలుగులు నింపినట్లయింది. ఎలాంటి వివక్ష లేకుండా ప్రతీ ఒక్క ట్రాన్స్‌జెండర్‌కు జాబ్‌కార్డు మంజూరు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. దీనికి సంబంధించి మార్గదర్శకాలు కూడా విడుదల చేసింది.

అడిగిన వారికి జాబ్‌కార్డులు

గ్రామాల్లో ట్రాన్స్‌జెండర్‌లు ఉన్నప్పటికీ వారికి ఎలాంటి ఉపాధి లేక ఎన్నో అవస్థలు పడుతూ జీవితాన్ని గడుపుతున్నారు. అయితే ఇలాంటి ట్రాన్స్‌జెండర్‌లు ఉపాధి కావాలని కోరితే వెంటనే వారికి జాబ్‌కార్డులు ఇచ్చి ఉపాధి హామీ పథకంలో భాగంగా వారికి పని కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ఉపాధి హామీ పని చేసే దగ్గర కూడా ట్రాన్స్‌జెండర్‌లపై ఎలాంటి వివక్ష చూడకుండా గ్రామాల్లోని కూలీలకు అధికారులు అవగాహన కల్పించనున్నారు.

ట్రాన్స్‌జెండర్‌ల గుర్తింపు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ట్రాన్స్‌జెండర్‌లను గుర్తించే పనిలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. అలాగే ఎస్సీ, ఎస్టీ వర్గాల కూలీల్లో ఇప్పటివరకు వ్యక్తిగతంగా లబ్ధిపొందిన వారి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. ఉమ్మడి వరంగల్‌లోని ఆరు జిల్లాల్లో ఏయే గ్రామాల్లో ట్రాన్స్‌జెండర్‌లు ఎంతమంది ఉన్నారు? ప్రస్తుతం వారు ఏ విధంగా ఉపాధి పొందుతున్నారని సమాచారాన్ని సేకరిస్తున్నారు.

- అడిగిన వారికి జాబ్ కార్డులు
- మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- పల్లెల్లో ట్రాన్స్‌జెండర్‌ల గుర్తింపులో నిమగ్నమైన అధికారులు
- ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారు 1000 మందికి లబ్ధి



మార్గదర్శకాలు

ట్రాన్స్‌జెండర్‌లను ఆధార్ కార్డు ఆధారంగా జాబ్‌కార్డులు ఇవ్వాలి. అలాగే ఒక గ్రామంలో ఇద్దరి కంటే ఎక్కువమంది ఉంటే వారిని గ్రూప్‌గా ఏర్పాటు చేయాలి. గ్రూప్ లేక వ్యక్తిగతంగా ఒకే ప్రాంతంలో పని కల్పించాలి. పని ప్రదేశంలో వారి పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదు. దీని కోసం మేట్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలి. ట్రాన్స్‌జెండర్ల సమస్యల కోసం మండల, జిల్లా స్థాయిలో నోడల్ అధికారిని నియమించాలని మార్గదర్శకాల్లో పొందుపరిచారు.

1000 మందికిపైగా లబ్ధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 2,500మంది ట్రాన్స్‌జెండర్‌లు ఉన్నారు. వీరికి ఉపాధిపై భరోసా కలగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సుమారు 1000 మందికిపైగా ట్రాన్స్‌జెండర్లు లబ్ధిపొందనున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లోని ట్రాన్స్‌జెండర్లు ఉపాధి లేక పట్టణాలు, నగరాలకు వెళ్లే పరిస్థితి ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డులు ఇస్తామని ప్రకటించడంతో ఇక నుంచి పట్టణాలకు వలస వెళ్లే ట్రాన్స్‌జెండర్ల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. వీరేకాక పట్టణ, నగరప్రాంతాల్లో ఇంకో 1500 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నట్లు సమాచారం. పట్టణ ప్రాంతాల్లో ఉన్న వారికి ఏదైనా ఉపాధి కల్పించాలని ఇక్కడి ట్రాన్స్‌జెండర్లు కోరుతున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు

లైలా, ట్రాన్స్‌జెండర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు



ట్రాన్స్‌జెండర్‌లు గౌరవంగా బతకడానికి ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బాగుంది. ఈ శుభ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ట్రాన్స్‌జెండర్లకు మేలు జరుగుతుంది. అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి. దీనివల్ల జీవనోపాధే కాకుండా గౌరవాన్ని కూడా కలిగిస్తుంది. అధికారులు అందరికీ అవగాహన కల్పించాలి. ఉమ్మడి జిల్లాలో 2500మంది ఉండగా, ఈ పథకం వల్ల 1000మంది ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి దొరుకుతుంది.



రాయపర్తి మండలం వాంకుడోతు తండా శివారులో చెట్టు ఢీకొని మృతిచెందిన రాజు



ప్రమాదంలో మృతి చెందిన అన్వేష్

పండుగ పూట విషాదం

- చెట్టును ఢీకొట్టిన బైక్.. ఇద్దరు యువకుల దుర్మరణం
- రాయపర్తి మండలం వాంకుడోతు తండాలో ఘటన

రాయపర్తి, అక్టోబరు 11: పండుగ పూట ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. చేతికి అందొచ్చిన కొడుకులను చెట్టు యమపాశంగా మారి బలి తీసుకుంది. సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామంలో సందడిగా తిరిగిన ఇద్దరు స్నేహితులు.. మృత్యువులోను కలిసే ఉండడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఇద్దరి యువకుల ఇండ్లు సైతం పక్క పక్కనే ఉండడంతో గ్రామస్థులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఈ ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వాంకుడోతు తండాలో గురువారం రాత్రి చోటు చేసుకోగా, ప్రమాద విషయం శుక్రవారం ఉదయం బయటకు వచ్చింది. రాయపర్తి ఎస్‌ఐ శ్రవణ్ కుమార్, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఎర్రం శ్రీనివాస్, లలిత దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడైన ఎర్రం రాజు (24) హైదరాబాద్‌లో కొరియర్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. పండుగ సందర్భంగా గ్రామానికి వచ్చి అందరితో అప్పటివరకు సరదాగా గడిపాడు. రాత్రి అందాద 10.30 గంటల సమయంలో తన ఇంటి పక్కనే ఉన్న ఈదునూరి యాకయ్య-కల్యాణి దంపతుల రెండో కుమారుడు ఈదునూరి అన్వేష్(19)తో కలిసి బైక్‌పై కాట్రపెల్లి గ్రామానికి వెళ్తున్నారు. అప్పటి వరకు గ్రామంలో నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ వద్దే ఇద్దరు ఆనందంగా గడిపి వ్యక్తిగత పనుల నిమిత్తం బైక్‌పై (బైక్ రాజు నడుపుతున్నాడు) కాట్రపెల్లికి వెళ్తున్నారు. ఈ తరుణంలోనే వాంకుడోతు తండా శివారులోని తోడేలు బండల మూలమలుపు వద్ద బైక్‌పై వెళ్తూ అదుపు తప్పి చెట్టును ఢీకొట్టారు. దీంతో రాజు అక్కడికక్కడే మృతిచెందగా, అన్వేష్ కొన ఊపిరితో చాలాసేపు కొట్టు మిట్టాడి మృతిచెందాడు. కానీ, ఆ రాత్రి ఆటు వైపుగా ఎవరూ వెళ్లకపోవడంతో ప్రమాదాన్ని గమనించలేదు. దీంతో శుక్రవారం ఉదయం వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే పలువురు రైతులు చూసి గ్రామానికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి యువకుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు.

అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి మృతదేహాలను వర్ధన్నపేట మార్చురీకి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబాలకు అప్పగించారు.

గ్రామంలో విషాదఛాయలు

చేతికి అందివచ్చిన కొడుకులు కండ్ల ముందే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగాయి. మృతుల ఇండ్లు సైతం పక్క పక్కనే ఉండడంతో గ్రామస్థులు తీవ్ర కన్నీటి పర్యంతమయ్యారు. ఇద్దరు చిన్నప్పటినుంచి స్నేహితులు కావడంతో మరణంలోను స్నేహం వీడలేదంటూ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఏకైక కుమారుడు ఎర్రం రాజు మృతి చెందడంతో యువకుడి తల్లిదండ్రుల వేదన వర్ణించలేనిది. మండలంలోని ప్రమాదం జరిగిన చోట్ల రహదారికి ఇరువైపులా తీవ్ర చెట్ల పొదలు ఉండడమే కారణమని స్థానికులు చెపుతున్నారు. చెట్లను తొలగించకపోవడంతో మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో పాటు ఒక్కోసారి మలుపులు కూడా కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీని వల్లనే ప్రమాదం జరిగినట్లుగా అంచనా వేస్తున్నారు.

జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు డీటీయూ విజ్ఞప్తి



ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం ఇస్తున్న డీటీయూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు

వడ్డెపల్లి, అక్టోబరు 11: జీవో 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ధర్మ టీచర్స్ యూనియన్ (డీటీ యూ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పాకా లింగయ్య యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర ఉపేందర్ తదితరులు సచివాలయం వద్ద మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. ఉద్యోగుల విభజనలో స్థానికత అంశానికి చోటు లేకుండా ఉద్యోగులకు శాశ్వత కేటాయింపులు చేయడం సమంజసం కాదన్నారు. తక్షణమే జీవో 317ను సవరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. క్యాడర్‌లో జూనియర్ అయిన కారణంగా స్థానికేతర జిల్లాలకు కేటాయించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులను వారి మొదటి ఆప్షన్ ప్రకారం స్థానిక జోన్లకు బదిలీ చేయించాలని మంత్రి శ్రీధర్‌బాబును కోరారు. వితంతువులైన మహిళా ఉద్యోగులందరికీ వారి ఆప్షన్ ప్రకారం స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

అసమానతలు లేని విద్యా వ్యవస్థ ఏర్పాటు

- అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు
- యువకుల్లో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలు
- ములుగులో ఐటీ కంపెనీ ఏర్పాటు చేస్తాం
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- ఇంచర్ల వద్ద గురుకులానికి శంకుస్థాపన





ఇంచర్ల వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

ములుగు, అక్టోబరు 11: అసమానతలు లేని విద్యా వ్యవస్థను ఏర్పాటుచేసి అన్నివర్గాల పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణా లతో విద్యనందించే క్రమంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ములుగు మండలం ఇంచర్ల వద్ద 25 ఎకరాలలో నిర్మించనున్న రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి శుక్రవారం మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యారంగాన్ని పటిష్టపరిచి నాణ్యమైన బోధన అందించేందుకు సమీకృత గురుకులాలు దోహదపడుతాయని తెలిపారు. ఒకే ఆవరణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు బోధన అందుతుందన్నారు. మొదటి దశలోనే ములుగుకు గురుకులాన్ని మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ఏడాది కాల పరిమితితో భవన నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గడిచిన పదేళ్లలో తెలంగాణ విద్యారంగాన్ని, యువత జీవితాలను బీఆర్ఎస్ నాశనం చేసిందని విమర్శించారు. అదే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రెండు నెలల వ్యవధిలోనే డీఎస్సీ పరీక్ష నిర్వహించి దాదాపు 11,500 మంది ఉపాధ్యాయుల నియామకాలు కూడా పూర్తిచేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ములుగు ప్రాంతంలో ఐటీ కంపెనీ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. ఉన్నత చదువులు చదివిన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందు కోసం త్వరలోనే ములుగులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో పేద ఆదివాసీ గిరిజన విద్యార్థులను ఉన్నత చదువులకు ప్రోత్సహించేందుకు ఐఐటీ, మెడికల్ సీట్లు సాధించిన వారికి ఆర్థిక సాయంతోపాటు ల్యాప్‌టాప్‌లను అందజేస్తున్నామని, ఇప్పటి వరకు ఐటీడీఏ ద్వారా 43మందికి అందించినట్లు తెలిపారు. ములుగులో మోడల్ బస్‌స్టేషన్, ఏటూరునాగారంలో బస్ డిపో ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించే అవకాశాలున్నాయన్నారు. హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా త్వరలో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తామని సీతక్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర, ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసరాలు

షెల్ ఇన్ఫోటెక్ కంపెనీ సహకారంతో సీఎస్ఆర్ నిధుల నుంచి వంద మంది నిరుపేదలకు దసరా పండగ సందర్భంగా నిత్యావసర కిట్లను మంత్రి సీతక్క చేతుల మీదుగా పంపిణీ చేశారు. ములుగు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులతోపాటు ఎంపీడీవో రామకృష్ణ, ప్రత్యేకాధికారి కొమురయ్య, తహసీల్దార్ విజయ భాస్కర్, ఎంపీవో రహీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

14న జిల్లా స్థాయి రెజ్లింగ్ ఎంపిక పోటీలు

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 11: ఈ నెల 14న హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 19 రెజ్లింగ్ ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు హనుమకొండ డీవైఎస్‌వో జి. అశోక్‌కుమార్ తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈనెల 15 నుంచి హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రంతో ఈ నెల 14న జేఎన్ఎస్‌లో ఉదయం 10గంటలకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ 9849210746 నెంబరులో సంప్రదించాలని ఆయన సూచించారు.

14న పద్మశాలి ప్రతిభా పురస్కారాలు

- కరపత్రం ఆవిష్కరించిన మేయర్ గుండు సుధారాణి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్ కార్పొరేషన్, అక్టోబరు 11: ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి ప్రతిభా పురస్కారాలు ఈనెల 14న కొత్తవాడలోని పద్మశాలి భవన్‌లో ప్రదానం చేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్ తెలిపారు. సంఘం నాయకులు శుక్రవారం మేయర్ గుండు సుధారాణిని బల్దియా కార్యాలయంలో కలిసి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. మేయర్ చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ నెల 14న ఉదయం 10 గంటలకు జరుగనున్న కార్యక్రమంలో జిల్లాలోని పద్మశాలి కులబాంధవులు హాజరై ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. మేయర్‌ను కలిసిన వారిలో పద్మశాలి పురస్కార్ కన్వీనర్ గోషికొండ సుధాకర్, గోపా జిల్లా కార్యదర్శి పాము శ్రీనివాస్, మాటేడి అశోక్‌కుమార్, దిడ్డి అనిల్, మేరుగు సుభాష్, చెన్నూరు రమేష్, గుండేటి సతీష్, ధర్మపురి రాజగోవిందు, వంగరి వేణు, సుకనపెల్లి శ్రీనివాస్, గుండు రవి, తుమ్మ రమేష్‌లు ఉన్నారు.

యువకుడిపై దాడి

హసన్‌పర్తి, అక్టోబరు 11: మండలంలోని ఎల్లాపూర్ శివారు బావుపేట క్రాస్‌రోడ్డు వద్ద ఓ బెల్టుషాపులో యువకుడిపై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ వట్టి చేరాలు కథనం ప్రకారం... హనుమకొండకు చెందిన శ్రీపతి శ్రీకాంత్, ఎడెల్లి సందీప్‌రెడ్డిలు ఈ నెల 6న మద్యం తాగేందుకు బావుపేట క్రాస్‌రోడ్డులోని రమేష్ హోటల్ బెల్ట్‌షాపునకు వచ్చారు. ఈ క్రమంలో బావుపేటకు చెందిన బత్తిని ప్రదీప్ ఇదే హోటల్‌లో తన స్నేహితుడి కోసం ఎదురుచూస్తూ హోటల్ బల్లపై నిద్రపోయాడు. ఇంతలో హోటల్ ఎదుట బావుపేటకు చెందిన బెల్లంపాక పాల్ అనే వ్యక్తిపై శ్రీకాంత్, సందీప్‌రెడ్డిలు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో వారిని ప్రదీప్ శాంతింపజేసి పాల్‌ను ఓ ఆటలోలో హనుమకొండకు పంపించాడు. అనంతరం తిరిగి హోటల్‌లో బల్లపై నిద్రించేందుకు ప్రదీప్ వెళ్లాడు. కోపోద్రిక్తులైన శ్రీకాంత్, సందీప్‌రెడ్డిలు అకారణంగా ప్రదీప్‌పై దాడిచేసి తీవ్రంగా గాయపర్చినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా దాడికి పాల్పడుతున్న వారిని ఆపి గొడవ జరగకుండా చూడాల్సిన హోటల్ యజమాని రమేష్.. దాడి చేసిన వారికి సహకరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడు ప్రదీప్ ఫిర్యాదు మేరకు హోటల్ యజమాని రమేష్‌తో పాటు, సందీప్‌రెడ్డి, శ్రీకాంత్‌లపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వట్టి చేరాలు తెలిపారు.

ఇంకెన్నాళ్లీ పడవ ప్రయాణం



ప్రమాదకరంగా ప్రవహిస్తున్న పాలేరు వాగును తెప్ప సహాయంతో దాటుతున్న మహిళా రైతు కొండ జానకమ్మ



పాలేరు వాగులో ఉన్న నీటి ప్రవాహంలో తెప్ప సహాయంతో ఒడ్డు దాటుతున్న దిండి నర్సయ్య

- వ్యవసాయం చేయాలంటే అరచేతిలో ప్రాణం పెట్టుకొని వెళ్లాల్సిందే..
- అదుపు తప్పితే ప్రమాదమే..
- ఎనభై ఏళ్లుగా నరకం అనుభవిస్తున్న రైతులు
- ప్రభుత్వాలు మారినా రామవరంను పట్టించుకోని పాలకులు

దంతాలపల్లి, అక్టోబరు 11 : ఓ వాగు సమీపాన శివారు పల్లె ఉంది. అపల్లె వాసులు పడరాని పాట్లు పడుతూ నిత్యం అరచేతిలో ప్రాణంపెట్టి కాలం వెళ్లదీస్తున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా ఈ రైతన్న కన్నీట గాథ వినేనాథుడే కరువైయ్యారు. ఎక్కడో మహా అడవిలో ఉండే ప్రజల బాధల కంటే వీరి వ్యథ వినలేనిది. వివరాలులోకి వెళ్లితే..

ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్‌లోని దంతాలపల్లి మండలంలోని ఉమ్మడి ఆగపేట శివారు కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పడ్డ రామవరం. ఈ గ్రామంలో 170 కుటుంబాలున్నాయి. వీరి వృత్తి ముఖ్యమంగా వ్యవసాయంపైనే ఆధారాపడి ఉంది. వీరు 1930లో మండలంలోని పెద్ద ముప్పారం గ్రామం నుంచి వలస వచ్చినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ గ్రామం సమీపంలో పాలేరు వాగు ఉంది. ఈ వాగు ఇరువైపుల సుమారు 120 మంది రైతులకు 230 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. సాగు కోసం ప్రతీ వర్షకాలం సమయంలో పాలేరు వాగు ప్రవహించే సమయంలో వాగు వెంబడి రైతులు పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కొందరు వాగు దాటేందుకు పడవ సహాయం, తెప్ప సహాయంతో వివిధ పనులకు వెళ్లుతూ కాలం వెళ్లదీస్తున్నారు. మరీ భాగా వర్షాలు వచ్చినప్పుడు వారాల కొద్ది పొలాలను వదిలేసి ఊర్లోనే ఉంటారు. ఈ వాగు దాటేందుకు ఉపయోగిస్తున్న తెప్ప, పడవలు ఒడ్డు దాటే క్రమంలో అదమరిస్తే ప్రమాదం పొంచి ఉంది. సుమారు ఈ పాలేరు వాగు అర కిలో మీటర్ల దూరం పొడువునా ఉండడంతో రైతులు గుంపులు గుంపులుగా ఒకరి చేతులు మరొకరు పట్టుకుంటూ లోతైన వాగు గుండా వ్యవసాయ పనులకు వెళుతున్నారు. ఇలా పలుమార్లు భారీ వర్షం సమయంలో ప్రమాదంలో ఓ యువకుడు 2015లో మృతి చెందడం, 10 పశువులు సైతం నీటిలో కొట్టుకుపోయాయి. గతంలో పాలేరు నీటి ఉధృతికి ట్రాక్టర్లు, రైతులకు సంబంధించిన పరికరాలు సైతం వాగులో కొట్టుకోపోయాయి.

ఈ గ్రామ ప్రజలు మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి వెళ్లాలంటే ఆగపేట శివారులోని తండాల నుంచి 7కిలో మీటర్ల దూరం గుండా ప్రయాణం చేయాలి. పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మిస్తే కేవలం 1.5కిలో మీటర్ల దూరంతోనే పెద్దముప్పారానికి 40కిలో మీటర్ల సూర్యాపేటకు చేరుకోవచ్చు. పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఫలితంలేదని పేర్కొంటున్నారు రామవరం పల్లెవాసులు. ప్రభుత్వాలు మారుతున్నా వీరి బతుకుల్లో వెలుగులేక రైతన్నలు పడరాని పాట్లు పడుతున్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేయాలి..

పగిడిపల్లి ఉప్పలయ్య, రైతు, రామవరం



రామవరం ప్రజలకు బ్రిడ్జి లేకపోవడంతోనే పలుమార్లు మృత్యువాత సంభవించాయి. నాయకులు పట్టించుకోకపోవడంతోనే తాము వ్యవసాయానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గతంలో చాలా మంది తెప్పతో వెళ్లుతూ ప్రమాదానికి గురయ్యారు. పొలం పనులకు వెళ్లాలంటే తెప్పలు, చిన్న చిన్న నాటు పడువలు ఉపయోగిస్తున్నాం. నాయకులు, అధికారులు స్పందించాలి.

స్కిల్స్ డెవలప్‌మెంట్ కోర్సుల వైపు చూపు

- యువతకు ఉద్యోగాల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు
- కోర్సులకు పింగళి, కిట్స్ కళాశాల ఎంపిక



కేయూ క్యాంపస్, అక్టోబరు 11 బీఏ, బీకామ్, బీఎస్సీ డిగ్రీతో పాటు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు వారి డిగ్రీలతో పాటు సమాంతరంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను ప్రవేశపెట్టారు. సాధారణ డిగ్రీలతో పాటు స్కిల్స్ డెవలప్‌మెంట్ కోర్సుల అధ్యయనంతో డిగ్రీ కాగానే స్పెషల్ స్కిల్‌తో ఉద్యోగాలు సాధించేలా యువతను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులకు ప్రత్యేకంగా కొన్ని కళాశాలలను ఎంపిక చేశారు. అదే క్రమంలో ఈ ఏడాది ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఒక్కో డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేశారు. ఉమ్మడి వరంగల్ నుంచి అటానమస్ హోదా కలిగిన హనుమకొండ వడ్డెపల్లిలోని పింగళి ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలతో పాటు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలను అరుదైన అవకాశం లభించింది.

చదివేందుకు మంచి అవకాశం

స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు చదివేందుకు ప్రత్యేకంగా ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంపిక చేస్తారు. కళాశాలలో విద్యార్థు సంఖ్య ఆధారంగా డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో 200 నుంచి 250 మంది వరకు విద్యార్థులను స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను అభ్యసించేందుకు ప్రత్యేకంగా ఎంపిక చేయనున్నారు. బీఏ, బీకామ్, బీఎస్సీతో పాటు ఇతర డిగ్రీ కాంబినేషన్ కోర్సుల విద్యార్థులు చదివేందుకు మంచి అవకాశం కలుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన కళాశాలల్లోంచి ఈ ఏడాది మొత్తం పదివేల మంది డిగ్రీ, మరో పదివేల మంది ఇంజనీరింగ్ కోర్సుల విద్యార్థులను స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు చదివేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేశారు.

రాత పరీక్షలతోనే ఎంపికలు

డిగ్రీ మొదటి, రెండో, మూడో ఏడాదితో పాటు ఇంజనీరింగ్ కళాశాలల్లోని అన్ని ఏడాదిలకు చెందిన విద్యార్థులను ప్రత్యేక రాత పరీక్షల ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులకు ఎంపిక చేస్తారు. రాష్ట్ర ఉన్నత విద్య మండలి, రాష్ట్ర కాలేజీయేట్ కమిషనరేట్ అధికారులు ఇప్పటికే సిలబస్‌తోపాటు విధి విధానాలను రూపొందించారు. త్వరలోనే ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన అధ్యాపకులను నియమించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువ ఉన్న కోర్సులు, వాటిలో ఎలా శిక్షణ పొందాలనే విషయాలను బోధిస్తారు. తర్వాత అక్కడి కళాశాల ప్రిన్సిపాల్ నేతృత్వంలోనే అధ్యపకులతో శిక్షణ కొనసాగిస్తారని సంబంధిత అధికారులు చెబుతున్నారు. అయితే యువత ఏ విధంగా సిద్ధం అవుతున్నారు. ఎంత మంది ఉద్యోగాలు సాధించారనే విషయంలో స్పష్టత వచ్చిన తర్వాత మరింత సమర్థవంతంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను మరింత ప్రణాళికబద్ధంగా ముందుకు తీసుకుపోనున్నారు.

యవతకు ఉద్యోగాల సాధనే లక్ష్యంగా..


యువత ఇప్పుడున్న సాధారణ డిగ్రీ, ఇంజనీరింగ్ కోర్సులను చదివి కంపెనీల్లో ఉద్యోగాలు సాధించే స్కిల్స్ సంపాదించలేకపోతున్నారు. చదువుతున్న కోర్సులు కంపెనీలకు సంబంధించిన స్కిల్స్‌కు అనుకూలంగా లేకపోవడంతో ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు సాధించలేకపోతున్నారు. దీంతో డ్రగ్స్, మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. విలువైన జీవితాలు నష్టపోతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల హైదరాబాద్‌లో ఏర్పాటు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల ప్రారంభ సభలో ప్రస్తావించారు. యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను రూపొందించినట్లు స్పష్టం చేశారు. సీఎం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను పకడ్బందీగా అమలు చేస్తారని అధికారులు చెబుతున్నారు.

పింగళి, కిట్స్‌ల ఎంపిక...

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో 9 డిగ్రీ కళాశాలలు న్నాయి. వీటిలో అటానమస్ కళాశాలలకు ఈ దఫా స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలలను ఎంపిక చేశారు. అటానమస్ కళాశాలలకు సిలబస్ రూపొందించేందుకు అవకాశం ఉంటుందని భావించి అవకాశం ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంలో కిట్స్‌ను ఎంపిక చేశారు.

డిగ్రీ కాగానే ఉద్యోగాలు సాధించాలి..

లెఫ్టినెంట్ డాక్టర్ బత్తిని చంద్రమౌళి, .ప్రిన్సిపాల్, పింగళి ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల, వడ్డెపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను ఈ ఏడాది ప్రారంభించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో డిగ్రీ కళాశాలల్లో పింగళికి అవకాశం లభించింది. సాధారణ డిగ్రీలతో పాటు స్పెషల్‌గా స్కిల్స్ కోర్సుల అధ్యయనం చేస్తే విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేయవచ్చుననే మంచి ఉద్దేశంతో తీసుకున్నారు. ఈ ఏడాది 200-250 మంది పింగళి మహిళ విద్యార్థులకు చదువుకునే అవకాశం లభిస్తోంది. యువత సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలి. ఉద్యోగాల్లేక జీవితాలు భారంగా మారుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఎమ్మెల్యే కడియంను కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు



ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు

రఘునాథపల్లి, అక్టోబరు 11: జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లుగా నియమితులైన ఎండి.బాషుమియా, తొటకూరి రమేష్, బంద కుమార్, గాదె రమేష్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. డైరెక్టర్లుగా నియమితులు కావడానికి సహకరించినందుకు ఎమ్మెల్యేకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మారజోడు రాంబాబు, గంగిడి నర్సింహా రెడ్డి, కోళ్ల రవిగౌడ్, బొల్లం అజయ్, మేకల నరేందర్, బోనాసి క్రాంతికుమార్, లింగాజీ, నీలం యువరాజ్, కడారి నాగేష్, శివప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

» చికిత్స కోసం ఎంజీఎంకు తరలింపు

4 లో



మహోన్నత్

వేరు వేరు ప్రమాదాల్లో ఇరువురికి గాయాలు



లారీని ఢీకొన్న కారు

జనగామ రూరల్, అక్టోబరు 11: జిల్లాలో జరిగిన వేరు వేరు ప్రమాదాల్లో ఇరువురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని యశ్వంతాపురం వద్ద శుక్రవారం ఆగిఉన్న లారీని వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు వేగంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్ వేణుగోపాల్‌కు స్వల్ప గాయాలు కాగా కారులో ప్రయాణిస్తున్న రావిరాకుల దయాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దయాకర్‌ను వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మరో సంఘటనలో హైదరాబాద్ నుంచి హన్మకొండ వస్తున్న కారు అదుపు తప్పి డివైడర్ పైకి దూసుకెళ్లి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది. జనగామ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



జనగామ ఉద్యమ స్థూపం వద్ద జేఏసీ నాయకులు

ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

జనగామ రూరల్, అక్టోబరు 11: జనగామ ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలని జనగామ జిల్లా ఉద్యమకారులు మంగళంపల్లి జనార్ధన్, ధర్మపురి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ఉద్యమ స్థూపం వద్ద జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనగామ జిల్లా కోసం అనేక ఉద్యమాలు చేసి జైలు జీవితాన్ని గడిపి జిల్లాను సాధించుకోవడం జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న జనగామ అభివృద్ధికి అమడ దూరంలో ఉందన్నారు. జేఏసీ నాయకుల పోరాటంతోనే జనగామకు మెడికల్, నర్సింగ్ కళాశాలను సాధించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కనకరెడ్డి, గోపి, రత్నాకర్‌రెడ్డి, జక్కుల వేణు మాధవ్, తుంగ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న శానిటేషన్ సిబ్బంది

జనగామ రూరల్, అక్టోబరు 11: జనగామ ఎంసీహెచ్‌లో పని చేస్తున్న శానిటేషన్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంసీహెచ్ ఎదుట జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బి. దయాకర్ మాట్లాడుతూ గత 3 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు రాక పండుగపూట అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పదించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

పాఠశాల గదిలో పొగలు

అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

రఘునాథపల్లి, అక్టోబరు 11: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గదిలో మంటలతో కూడిన పొగలు లేవడం... పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పిన సంఘటన మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చోటు చేసుకుంది. దసరా సెలవులు కావడంతో పాఠశాల తలుపులు, కిటికీలు మూసి వేశారు. పాఠశాల వెనుక భాగం ఖాళీ స్థలం ఉండడంతో గుర్తు తెలియని అకతాయిలు కిటికీ తలుపులు తెరచి పాత దుస్తులకు నిప్పంటించి కిటికీలోంచి పాఠశాల తరగతి గదిలో వేశారు. దీంతో పొగతో కూడిన మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పంచాయతీ కార్యదర్శి కవితకు సమాచారం ఇచ్చారు. పంచాయతీ సిబ్బంది హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకుని అప్రమత్తంగా వ్యవహరించి తరగతి గది తలుపులు తెరచి నిప్పుతో ఉన్న పాత దుస్తులను చల్లార్చడంతో ప్రమాదం తప్పింది. అకతాయిలే ఈ పనికి పాల్పడి ఉంటారని స్థానికులు అంటున్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే..



డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్సై

చిలుపూర్, అక్టోబరు 11 : మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు వెళ్ళక తప్పదని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ వాహనదారులను హెచ్చరించారు. శుక్ర వారం మండలంలోని వెంకటేశ్వర్లపల్లి క్రాస్ రోడ్ వద్ద పలు వాహనాలపై వెళ్తున్న డ్రైవర్లు, ద్విచక్రవాహనదారులకు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్‌కుమార్ మాట్లాడుతూ, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు, వాహనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి పట్టుబడితే కేసులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఏఎస్సై జయకుమార్, సిబ్బంది వీరన్న, ఇంద్రాచారి, రాజు, కుమా రస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, అక్టోబరు 11: డివిజన్ కేంద్రం స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లో బతుకమ్మ, విజయ దశమి పర్వదినోత్సవాలను పురస్కరించుకుని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం 9వ రోజు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్లమ్మ దేవాలయంలో, హనుమాన్ జ్యోతి షాలయం, శివునిపల్లి గాంధీ విగ్రహం, లలితాంబికా దేవాలయంలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అమ్మవారిని మహిషాసుర మర్దిని రూపంలో అలంకరించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. వేద పండితుల నేతృత్వంలో హోమాలు, అర్చనలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. కార్యక్రమాల్లో నిర్వాహకులు గన్ను శ్రీనివాస్, సునిత, కె.సతీష్, గడ్డం కృష్ణమూర్తి, గన్ను కార్తీక్, విష్ణు శంకర్, సరాబు శశిక్, ఉమా శంకర్, బంగ్లా శ్రీను, వి.సురేందర్, పి.రంజిత్, వినయ్, వనం దిలీప్, మాజీ ఎంపీటీసీ నర్సింహులు, ఎం.విజయ్‌కుమార్, ఎం.విజయ్, వంశీ, తరుణ్, ఏ.సతీష్, మెతుకు శ్రీరాములు, ఎల్. కుమారస్వామి, ఆర్.ప్రదీప్, పూజారులు శేఖర్ శర్మ, ఎన్.బ్రహ్మాచారి, ఎస్.శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవికి ఎమ్మెల్యే కడియం పూజలు

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ప్రతిష్ఠించబడిన శ్రీదుర్గాదేవి అమ్మవారిని శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దర్శించుకుని పూజలు చేశారు. తొమ్మిదో రోజు అమ్మవారు మహిషాసుర మర్దని అవతారంలో దర్శనమిచ్చింది. ఉత్సవ కమిటీ ప్రతినిధులు, పూజారి వేద బ్రాహ్మణ పండితులు యెల్లంబట్ల శశిధర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ఎమ్మెల్యే శ్రీహరి పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు జ్యోతి యాకయ్య, సమ్మయ్య, రాజు, మణికాంత్, కన్న సోమశేఖర్, బైరి రవి, సొసైటీ చైర్మన్ కరుణాకర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల అయిలయ్య, మాజీ ఎంపీపీలు సుదర్శన్, అయోధ్య, మాజీ వైస్ ఎంపీపీ కనకయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న అడిషనల్ కలెక్టర్ మహేందర్

జఫర్‌గఢ్‌లో తూర్పు కొండ దిగువన గల బండపై వెలసిన సమ్మక్క తల్లి గుడికి దారిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మండల కేంద్రానికి చెందిన భక్తులు, గ్రామస్థులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.



జఫర్‌గఢ్‌లో దుర్గాదేవికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- రఘునాథపల్లి: మండల కేంద్రంలోని ఆర్య క్షత్రియ భవనం ఎదుట ఏర్పాటు చేసిన దుర్గామాతకు మండల కేంద్రానికి చెందిన ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ చీమలపాటి మహేందర్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారి శ్రీనివాస శర్మ, బుస్సారి భానుజీ, చీమలపాటి శ్రీనివాస్, రఘు, మధు, లక్ష్మణ్, లింగంపల్లి నర్సింగరావు, కిషన్‌జీ, కాంటేవాడ రమేష్, రోహిత్, కొంరెల్లి, రాజ్‌కుమార్, పరుశరాములు పాల్గొన్నారు.
- జనగామ: వీవర్స్ కాలనీలో శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దని అలంకరణలో దర్శనమిచ్చింది. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనుగ్రహం పొందారు. కార్యక్రమంలో శ్రీరాం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
- బచ్చన్నపేట : మండలంలోని పోచన్నపేటలోని దుర్గామాత వద్ద సీఐ అబ్బయ్య, ఎస్ఐ ఎస్‌కే హమీద్‌లు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కేశిరెడ్డిపల్లి గ్రామంలో ఇమ్మడి జితేందర్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఆలీంపూర్‌తో పాటు పలు గ్రామాల్లో మహిళలు కుంకుమార్చనలు చేశారు.

ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల అందజేత



బహుమతులు ప్రదానం చేస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, అక్టోబరు 11: డివిజన్ కేంద్రం స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లోని చెరువు కట్టల వద్ద సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు పేర్చిన బతుకమ్మల్లో ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసిన పలు సంస్థల వారు శుక్రవారం బహుమతులు పంపిణీ చేశారు. స్థానిక చెరువు కట్ట, శివునిపల్లి చెరువు కట్ట, బొడ్రాయి, నగరేశ్వరాలయం వద్ద బతుకమ్మలను పరిశీలించిన ఘన్‌పూర్, శివునిపల్లి లయన్స్ క్లబ్, స్టేషన్ ఘన్‌పూర్ స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్, శివునిపల్లి పౌర సమాజం వారు విడివిడిగా బహుమతులు అందించారు. కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ పీడీజీ ఎం.రాజిరెడ్డి, ఆయా సంఘాల నాయకులు ఎ.కిషన్ రాజు, డాక్టర్ ఎం.కరుణాకర్ రెడ్డి, పాలకుర్తి సోమశేఖర్, గోలి రాజశేఖర్, వై.ప్రభాకర్, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ నాగన్నకు జాతీయ అవార్డు పట్ల హర్షం

జనగామ కల్చరల్, అక్టోబరు 11: సుద్దాల హనుమంతు - జానకమ్మ జాతీయ పురస్కార అవార్డుకు ప్రముఖ కవి గాయకుడు అరుణోదయ నాగన్న ఎంపిక కావడం పట్ల కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో జనగామ రచయితల సంఘం, కవులు, కళాకారుల ఐక్యవేదిక, స్వేచ్ఛా పబ్లికేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో జనగామ ఆర్టీసీ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 19న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి జనగామ నుంచి కవులు, కళాకారులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కవి యోచన, కళాకారులు సాంబరాజు యాదగిరి, జి.కృష్ణ, పానుగంటి రామమూర్తి, జోగు అంజయ్య, కోడం కుమారస్వామి, అయిలా సోమనర్సింహాచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, గుగ్గిళ్ల నర్సయ్య, గట్టగల్ల సంజీవ, చిలుమోజు సాయికిరణ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, పిస్సింటి రత్నం, జనగామ శంకర్, మాన్యపు భుజేందర్, అంకాల సోమయ్య, చాపల మహేందర్, గూటం రమేష్, రాగల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయ దశమి వేడుకలకు సిద్ధం

సర్వత్రా పండుగ శోభ

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, అక్టోబర్ 11: డివిజన్ కేంద్రం స్టేషన్ ఘన్‌పూర్, వునిపల్లి పట్టణాలతో పాటు గ్రామ గ్రామాన దసరా వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. శనివారం ఇంటింటా పండుగను ఘనంగా ఆనందోత్సాహాలతో నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం ఉదయం, నుంచి సాయంత్రం వరకు పండుగకు కావలసిన సరుకులు, సామాగ్రి, దుస్తులు, కిరాణ సరుకులు, కొనుగోలు చేసే పనిలో మునిగిపోయారు. దీంతో ఆయా దుకాణాల వద్ద జనం రద్దీతో కిటకిటలాడాయి. దసరా పండుగ కోసం ఇప్పటికే గ్రామాల్లో యాటలను వారం, పది రోజుల ముందే సిద్ధం చేసుకున్నారు. సద్దుల బతుకమ్మలో పాల్గొనడానికి ఆడపడుచులు మంగళ, బుధవారాల్లోనే తల్లిగారి ఇళ్లకు చేరుకోగా ఇంకా కొందరు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. దీంతో బస్సులు, ఆటోలు, బైక్‌లపై జనం వెళుతుండడంతో రోడ్లన్నీ సందడిగా మారాయి.

నేడు షమీ పూజలు

దసరా పండుగను పురస్కరించుకుని ఆలయాల్లో షమీ పూజలు నిర్వహించేందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి. దసరా రోజు మధ్యాహ్నం చెరువు కట్టల వద్దకు వెళ్లి జనం సొరకాయతో పండుగను నిర్వహించేకోవడం ఆనవాయితీగా వస్తోంది. అనంతరం పాలపిట్టను చూడడం, విజయానికి ప్రతీకగా జమ్మి చెట్టుకు షమీ పూజలు చేస్తారు. అనంతరం జమ్మి ఆకులను పెద్దలకు పరస్పరం ఇచ్చిపుచ్చుకుని ఆశీర్వాదాలు తీసుకుంటారు. స్టేషన్ ఘన్‌పూర్ పెద్ద చెరువు కట్ట వద్ద, బస్టాండ్ వెనక ఉన్న తిరుమల నాథస్వామి దేవాలయంలో, శివునిపల్లి శ్రీ వేంకటేశ్వర దేవాలయం, నగరేశ్వరాలయం, చెరువు కట్ట వద్ద షమీ పూజలు చేయడానికి జీపీ సిబ్బంది, నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దసరా పండుగను పురస్కరించుకుని ఏసీపీ భీం శర్మ, సీఐ జి.వేణుల ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.



స్టేషన్ ఘన్‌పూర్ తిరుమలనాథస్వామి దేవాలయంలో జమ్మిచెట్టు

దోషులను కఠినంగా శిక్షించాలి

జనగామ కల్చరల్, అక్టోబరు 11: అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ సరఫరా నిలిపివేసి, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి మరీ అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం విచారకరమన్నారు. ఈ విషయమై ప్రభుత్వం బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో వినయ్, రాజు, అనుప్రసాద్, విగ్నేష్ పటేల్, అరుణ్, పృథ్వి, కళ్యాణ్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

చిలుపూర్ గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు



జీపీ కార్మికులకు నగదును అందజేస్తున్న శ్రీధర్‌రావు

చిలుపూర్, అక్టోబరు 11 : గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలకభూమిక పోషిస్తున్న జీపీ కార్మికుల సేవలు వెలకట్టలేనివని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, చిలుపూర్ గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పల్లగుట్టలో స్వంత నిధులను వెచ్చించి జీపీ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం వారిని ప్రోత్సహించడంలో భాగంగా, కాస్మోటిక్స్ ఖర్చుల నిమిత్తం నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, జీపీ కార్మికుల జీవన స్థితిగతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ గుగులోత్ బాపూనాయక్, కారోబార్లు జీడి ఆనందం, కేశోజు వెంకట్రాజం, సిబ్బంది ఎల్లయ్య, వెంకటయ్య, చేరాలు, సాయిమల్లు తదితరులు పాల్గొన్నారు.

మాధవరావుకు కాంగ్రెస్ నాయకుల సన్మానం



మాధవ రావును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రఘునాథపల్లి, అక్టోబరు 11: హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డీఎస్సీ నియామక పత్రం అందుకున్న వ మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కౌడగాని మాధవ రావును గ్రామ కాంగ్రెస్ నాయకులు శుక్రవా రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాధవ రావును ఆదర్శంగా తీసుకుని యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాపోలు రామ్మూర్తి, నాయకులు ఓరుగంటి మనోహర్, కెమిడి పెద్ద బుచ్చయ్య, దశరథ, రాపోలు పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా మహోన్నతమైన వ్యక్తి



పాలకుర్తిలో ర్యాలీ చేస్తున్న మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ బాధ్యులు

పాలకుర్తి, అక్టోబరు 11 : ప్రపంచంలోనే వ్యాపార రంగంలో ముందంజలో ఉండడమే కాకుండా పేద వర్గాలకు అనేక సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి రతన్‌టాటా అని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో రతన్ టాటా చిత్రపం ఉంచి కొవ్వత్తులు వెలిగించి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకుడు గంట రవీందర్ మాట్లాడుతూ వ్యాపారంలో వచ్చిన లాభాలను దేశంలోని ప్రజలకు అందచేసిన గొప్ప వ్యక్తి అని కీర్తించారు. 60 శాతం వాటాను జాతీయం చేసిన మనసున్న మహా మనిషి అని అన్నారు.

దేశ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్న గొప్ప వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో పోతుగంటి నర్సయ్య, వీరమల్ల బాబయ్య, శీల లింగయ్య, మహంకాళి శ్రీనివాస్, దేవగిరి సూర్యప్రకాష్ ఉన్నారు.

దుర్గామాత సన్నిధిలో హోమం



హోమంలో పాల్గొన్న తాజా మాజీ ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత -బాలరాజు

చిలుపూర్, అక్టోబరు 11 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చిలుపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద హోమపూజను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బుగులు వెంకన్న ఆలయ ప్రధాన పూజారి బ్రాహ్మణపల్లి రవిందర్ శర్మ నేతృత్వంలో జరిగిన హోమపూజ కార్యక్రమానికి తాజా మాజీ ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత -బాలరాజు హాజరయ్యారు. కార్యక్రమంలో గుర్రాల రవళిక-రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీటీసీ మాచెర్ల మంజుల -ప్రవీన్, గనగోని వసంత -రమేష్, జంగిటి రమ -కుమారస్వామి, తోట స్వరూప -వెంకన్న, తోట రాజమ్మ -వెంకన్న, ఈరగోని మంజుల -క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

(3వ పేజీ తరువాయి)

జనగామ రూరల్, అక్టోబరు 11: వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలో ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన మాదంశెట్టి మహోన్నత్ అనే బాలుడు శుక్రవారం ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కల దాడి చేశాయి. గమనించిన కుటుంబసభ్యులు జనగామ ఎంసీహెచ్ అసుపత్రికి తరలించగా వైద్యులు మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం అసుపత్రికి తరలించారు.

16 నుంచి బెలగావి ఎక్స్‌ప్రెస్ రైలు పునరుద్ధరణ

డోర్నకల్, అక్టోబరు 11 : ఈనెల 16వ తేదీ నుంచి బెలగావి ఎక్స్‌ప్రెస్‌ను పునరుద్ధరించనున్నట్లు శుక్రవారం రైల్వే శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. బెలగావి నుంచి మణుగూరు వరకు ఈ రైలును నడపనున్నట్లు తెలిపారు. వారం లో ఈరైలు (రైలు నెంబర్ 07335) ఆదివారం, మంగళవా రం, బుధవారం, శనివారాల్లో బెలగావి నుంచి మణుగూరు కు, (రైలు నెంబర్ 07336), మణుగూరు నుంచి బెలగావికి ఆదివారం, సోమవారం, బుధవారం, గురువారం వారల్లో నడపనున్నట్లు రైల్వేశాఖ ఒక ప్రకటనలో తెలిపినట్లు డీఆర్‌యూసీసీ మాజీ సభ్యుడు మైనూ పాష తెలిపారు.



క్రీడలు ప్రారంభిస్తున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సోమిరెడ్డి

క్రీడలు ఐక్యతను పెంచుతాయి

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సోమిరెడ్డి

బచ్చన్నపేట, అక్టోబరు 11: క్రీడలు ఐక్యతను పెంచటంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో క్రికెట్ పోటీలను సోమిరెడ్డి ప్రారంభించారు. ఇందులో పది గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు, ఇతర రంగాల్లో రాణించినప్పుడే ప్రత్యేక గుర్తింపు పొందుతారన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులు ఎంతోమంది అంతర్జాతీయ స్థాయికి ఎదిగారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

నర్మెట, అక్టోబరు 11 : దసరా పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావ రణంలో జరుపుకోవాలని నర్మెట సీఐ అబ్బయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కన్నె బోయినగూడెంలో దసరా పండుగను పురస్కరించుకుని గ్రామస్థులతో ఆయన అవగాహన సమావేశం నిర్వహించారు. దసరా ఉత్సవాలలో ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నగేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఐ అబ్బయ్య

బదిలీల్లో ఎలాంటి పైరవీలకు తావులేదు

జనగామ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖలో ప్రస్తుతం జరుగుతున్న బదిలీల్లో ఎలాంటి పైరవీలకు తావు లేదని, ఎన్పీడీసీఎల్ నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు పలు కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం జనగామలో సమావేశమై ప్రకటన విడుదల చేశారు. బదిలీల్లో పైరవీలు జరుగుతున్నాయని వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు.

ఏ కార్మిక సంఘం కూడా పైరవీలను ప్రోత్సహించడం లేదని తేల్చి చెప్పారు. బదిలీలను అధికారులు అత్యంత పారదర్శకంగా చేపడుతున్నారన్నారు. బదిలీల విషయంలో ఎలాంటి అపోహలకు లోనుకావద్దని కార్మికులకు, ఉద్యోగులకు సూచించారు. సమావేశంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు నీలం ఐలేశ్, సీహెచ్.నరేందర్‌రెడ్డి, పి.వేణుగోపాల్‌రావు, మహేందర్‌రెడ్డి, పి.శ్రీధర్, బి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై దాడి

హసన్‌పర్తి, అక్టోబరు 11: మండలంలోని ఎల్లాపూర్ శివారు బావుపేట క్రాస్‌రోడ్డు వద్ద ఓ బెల్టుషాపులో యువకుడిపై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ వట్టె చేరాలు కథనం ప్రకారం... హనుమకొండకు చెందిన శ్రీపతి శ్రీకాంత్, ఎడెల్లి సందీప్‌రెడ్డిలు ఈ నెల 6న మద్యం తాగేందుకు బావుపేట క్రాస్‌రోడ్డులోని రమేష్ హోటల్ బెల్ట్‌షాపునకు వచ్చారు. ఈ క్రమంలో బావుపేటకు చెందిన బత్తిని ప్రదీప్ ఇదే హోటల్‌లో తన స్నేహితుడి కోసం ఎదురుచూస్తూ హోటల్ బల్లపై నిద్రపోయాడు. ఇంతలో హోటల్ ఎదుట బావుపేటకు చెందిన బెల్లంపాక పాల్ అనే వ్యక్తిపై శ్రీకాంత్, సందీప్‌రెడ్డిలు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో వారిని ప్రదీప్ శాంతింపజేసి పాల్‌ను ఓ ఆటలో హనుమకొండకు పంపించాడు.

అనంతరం తిరిగి హోటల్‌లో బల్లపై నిద్రించేందుకు ప్రదీప్ వెళ్లాడు. కోపోద్రిక్తులైన శ్రీకాంత్, సందీప్‌రెడ్డిలు అకారణంగా ప్రదీప్‌పై దాడిచేసి తీవ్రంగా గాయపర్చినట్లు బాధితుడు పోలీ సులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా దాడికి పాల్పడుతున్న వారిని ఆపి గొడవ జరగకుండా చూడాల్సిన హోటల్ యజమాని రమేష్. దాడి చేసిన వారికి సహకరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడు ప్రదీప్ ఫిర్యాదు మేరకు హోటల్ యజమాని రమేష్‌తో పాటు, సందీప్‌రెడ్డి, శ్రీకాంత్‌లపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వట్టె చేరాలు తెలిపారు.

ఉపాధ్యాయ ఖాళీలను పారదర్శకంగా చూపాలి

టీఎస్-యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 11 : జిల్లాలో డీఎస్సీ-2024 ద్వారా కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు పాఠశాలల కేటాయింపులో ఖాళీలను పారదర్శకంగా చూపించాలని టీఎస్-యూటీఎఫ్‌జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఇన్ చార్జి డీఈవో, ఏసీజీఈ మందుల శ్రీరాములకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూడైస్ ప్లస్‌లో ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అత్యవసరం, ప్రాధాన్యత ఉన్న ఖాళీలను చూపించి, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా భర్తీ చేయాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో కనీసం ఒక సబ్జెక్టు టీచర్ ఉండడంతో పాటు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు పోస్టులు చూపించాలన్నారు. జూలై నెలలో బదిలీఅయి రిలీవ్ కానీ ఉపాధ్యాయులను రిలీవ్ చేసి వారి స్థానాలు ఖాళీలుగా చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో హరినాయక్, కె.శ్రీనివాస్, రాజశేఖర్, సంజీవ పాల్గొన్నారు.

మద్యం మత్తులో గొడవ

బీరుసీసాతో వ్యక్తి మెడపై దాడి

ములుగు, అక్టోబరు 11: ములుగు మండలం మల్లంపల్లిలోని ఓ వైన్ షాపు పర్మిట్ రూంలో మందుబాబుల మధ్య జరిగిన గొడవ హింసాత్మకంగా మారింది. శుక్రవారం రాత్రి వైన్‌షాపు పర్మిట్ రూములో ములుగు మండలం జంగాలపల్లికి చెందిన మారపాక మల్లికార్జున్, వరంగల్ జిల్లా ల్యాదెల్లకు చెందిన ఈసంపెల్లి మహేష్‌లు మద్యం తాగుతున్నారు. ఇక్కడే మరికొందరు వ్యక్తులు కూడా మద్యం తాగుతున్నారు.

ఈక్రమంలో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. కొట్లాడుకుంటున్న క్రమంలో ఓ వ్యక్తి ఈసంపల్లి మహేష్ మెడపై బీరుసీసాతో పొడిచాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. 108 అంబులెన్స్‌లో గాయపడి తీవ్ర రక్తస్రావమవుతున్న మహేష్‌ను ములుగు ఏరియా వైద్యశాలకు తర లించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం ఆయన ఆరోగ్యం విషమంగా ఉండటంతో ఎంజీఎంకు తీసుకువెళ్లారు. ఈవిషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అవగాహనతోనే ఆర్థరైటిస్‌కు గుడ్‌బై

» వ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దు
» సకాలంలో వైద్యంతో కీళ్ల నొప్పులు మాయం
» నేడు ప్రపంచ ఆర్థరైటిస్ డే

బాలసముద్రం, అక్టోబరు 11: శరీరంలోని రోగనిరోధక కణాలు దారితప్పడమే రుమటాలజీ వ్యాధులు రావడానికి ముఖ్య కారణం అని రుమటాలజిస్ట్ వైద్యులు చెబుతున్నారు. రుమటాలజీ ఆర్థరైటిస్ అనేది కీళ్ల వాత సమస్యల చికిత్సకు సంబంధించినది. సామాన్య ప్రజలలోనే కాకుండా విద్యావంతులలో కూడా రుమాటాలజీ వైద్యంపై సరైన అవగాహన ఉండడం లేదని, దీంతో ఈ వ్యాధిగ్రస్థుల సంఖ్య నానాటికీ పెరుగుతోందని వైద్యులు అంటున్నారు. మొదట్లో ఈ వ్యాధిని పాశ్చాత్య దేశ వ్యాధులుగా భావించే వారు. రుమటాలజీ సమస్యలపై అవగాహన పెంచేందుకు ప్రపంచ ఆర్థరైటిస్ రోజుగా అక్టోబరు 12న జరుపుకుంటున్నారు. నేడు ప్రపంచ ఆర్థరైటిస్ వ్యాధి దినోత్సవం వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు.

నొప్పులు

కీళ్ల నొప్పులు, వాపులు, కీళ్లు బిగిసుకుపోవడం ముఖ్యంగా తెల్లవారుజామున ఎక్కువ ఉండటం, కీళ్ల వాత (రుమటాలజీ)లక్షణాలు. ఆర్థోపెడిక్ సంబంధిత నొప్పులు విశ్రాంతి తీసుకుంటే శారీరక కదలికల ద్వారా పెరుగుతాయి, కానీ రుమటాలజీ నొప్పులు ఇందుకు విరుద్ధంగా విశ్రాంతిగా ఉన్నప్పుడు పెరగడం, శారీరక కదలికల ద్వారా తగ్గడం గమనార్హం.

గుర్తించడం ఎలా..

జ్వరంతోపాటు కీళ్ల నొప్పులు, వాపులు నెలరోజులకంటే ఎక్కువగా ఉన్నట్లయితే అది (ఆర్థరైటిస్) కీళ్ల వాతాలు అయ్యే అవకాశం ఉంటుంది. కీళ్లలో కదలికలు తగ్గినప్పుడు ఈ సమస్యలు మరీ ఎక్కువగా కనిపిస్తాయి. ఉదయం వేళలో బిగుసుగా ఉండడం, నొప్పులు ఎక్కువగా ఉండడం వీటి ముఖ్యలక్షణం.

ముఖ్యమైన వ్యాధులు

రుమటాయిడ్, ఆర్థరైటిస్, సొరియాటిక్ ఆర్థరైటిస్, గౌట్ ఆర్థరైటిస్, ఆరికోలైజింగ్ ఆర్థరైటిస్, ఎస్ఎల్ఇ వాస్కు. లైటిస్ రుమటాలజీ వ్యాధి పట్ల



ప్రజలకు చాలా అవగాహన తక్కువ. ఈ వ్యాధి 43 ఏళ్లలోపు వారికి ఎక్కువగా వస్తుం ది. ఈ వ్యాధి లక్షణాలు నడునొప్పి, బిగపట్టి వంగలేకపోవడం, ఉదయం ఎక్కువగా అరగంట పాటు ఉండి క్రమేపీ తగ్గిపోతుంది. ఈ నొప్పిని డిస్క్‌కు సంబంధించిన నొప్పిగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. మొదట్లోనే గుర్తించకపోవడంతో వెన్నుముక వెదురు కర్రగా మారి బిగిసుకుపోయి వంగి కదలిక కష్టమవుతుంది. నడక మారడం, తెలియకుండానే ముందుకు వంగిపోతుంది. వ్యాధి లక్షణాలను ముందస్తుగా గుర్తిస్తే రుమటాలజిస్ట్ పర్యవేక్షణలో ఆరోగ్యవంతులయ్యే అవకాశం ఉంది.

మందులపై అపోహాలు వద్దు

రుమటాలజీలో సత్ఫలితాలు చూపించే నూతన మందులు వచ్చినప్పటికీ ప్రజలలో రుమటాలజీ చికిత్సపై అవగాహన లేకపోవడం, అల్లోపతి మందుల ద్వారా సైడ్‌ఎఫెక్ట్ ఉంటాయనే అపోహలో హోమియో, ఆయుర్వేదం, వైద్యం వైపు వెళ్లి వారి అమూల్యమైన సమయాన్ని కోల్పోయిన వారవుతారు. రుమటాలజీ సలహాలు సక్రమంగా పాటిస్తూ చికిత్సను క్రమం తప్పకుండా తీసుకుంటే కీళ్ల మార్పిడి ఆపరేషన్ వరకు వెళ్లడం నివారించుకోవచ్చు. నిత్యం వ్యాయామం, క్రమబద్ధమైన ఆహారం, సూర్య కిరణాలు వేడికి కొంత సేపు ఉండడం మొదలైన అలవాట్లతో ఈ వ్యాధి తగ్గుముఖం పడుతుంది.

వ్యాధిపై బెంగ వద్దు..

సీనియర్ రుమటాలజిస్ట్ ఎం.డి. డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, మేధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (7799788066)



వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే రుమటాలజిస్టు స్పెషలిస్టులను సంప్రదించాలి. వ్యాధి తీవ్రతను గుర్తించి చికిత్స అందిస్తారు. కొన్ని వ్యాధులను అదుపు చేయడంతో పాటు నయం చేయవచ్చు. అత్యాధునిక మందులు అందుబాటులో ఉన్నాయి. వ్యాధి నిర్ధారణ అయినంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదు. చికిత్స తీసుకొని సాధారణ జీవితం గడుపొచ్చు. తరచూ పరీక్షలు చేయించుకోవాలి. యోగా, ధ్యానంతోపాటు క్రమబద్ధంగా వ్యాయామం చేయాలి. మందులను మధ్యలోనే ఆపివేయకూడదు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మరో ముగ్గురికి తీవ్ర గాయాలు





సంఘటనా స్థలిలో భూపతిరావు మృతదేహం, భూపతిరావు (ఫైల్)

తాడ్వాయి, అక్టోబరు 11: తాడ్వాయి-కాటాపూర్ మార్గమధ్యంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరో ముగ్గు రికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక పోలీ సులు, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం... జిల్లాలోని వాజేడు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన యాలం భూపతిరావు(26) అదే మండలంలోని ఓ రిసార్ట్‌లో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. గురువారం విధులు ముగించుకున్న అనంతరం ద్విచక్ర వాహనంపై తాడ్వాయికి చేరు కుని రాత్రి 11.30 గంటల ప్రాంతంలో స్నేహితులతో కలిసి కాటాపూర్ వెళ్లాడు. బతుక మ్మ ఆటపాటలు చూసిన అనంతరం తెల్లవారుజామున ముగ్గురు స్నేహితులతో కలిసి తిరిగి వస్తున్న క్రమంలో బంజర-తాడ్వాయి మార్గమధ్యంలో రోడ్డుకు అడ్డంగా పడిన టేకు చెట్టును ఢీకొని కిందపడిపోయారు. దీంతో భూపతిరావు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గు రు స్నేహితులు లక్కాపురం అరవింద్, తోలెం సందీప్, ఆలేటి విజయేందర్‌రెడ్డిలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో తాడ్వాయి పీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అందించి ములుగు వైద్యశాలకు తరలించారు. మృతుడి సోదరుడు దయాసాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కాగా, భూపతిరావుకు భార్య కవిత, కుమార్తె ఉన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చారిత్రాత్మకం



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

» స్టేషన్ ఘన్‌పూర్‌కు స్కూల్ మంజూరు హర్షనీయం
» ఎమ్మెల్యే కడియం శ్రీహరి
» సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 11: రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేశారని, మంజూరైన 28 నియోజకవర్గాలలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఉండడం చారిత్రాత్మకమని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు విద్యను అందించనున్నారని తెలిపారు. అన్ని వర్గాలవారు ఒకే చోట ఒకే కుటుంబంలా చదువుకునేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.125 కోట్లతో నిర్మించనున్న స్కూల్‌కు సీఎం రేవంత్‌రెడ్డిని తీసుకువచ్చి వేలాదిమంది నియోజకవర్గ ప్రజల సమక్షంలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ప్రభుత్వం పైన రూ.7లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ రూ.5000కోట్ల ఖర్చు చేస్తూ స్కూల్స్ నిర్మాణానికి నిర్ణయం తీసుకోవడం సాహసోపేత నిర్ణయమన్నారు. గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థ స్వరనాశనమైందన్నారు. డీఎస్సీ పరీక్షను నిర్వహించి మూడు నెలల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా 11వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అన్నారు.

తాము ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగాలు ఇస్తున్నారని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని, వాళ్లకు చేతగాని పనిని సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపిస్తున్నాడని కడియం అన్నారు. నవంబరు మొదటి వారంలో ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడం, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం పనులను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. తాను లోక్‌సభ ఎన్నికల ముందు చెప్పిన విధంగానే పార్టీ కోసం నిబద్ధతో పనిచేసిన వారికి పార్టీ పదవుల్లో, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. అందులో భాగంగానే స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ ఏర్పాటులో పార్టీ కోసం పాటు పడిన స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలకుంట్ల శిరీష్‌రెడ్డి, సతీమణి లావణ్యారెడ్డికి మార్కెట్ చైర్మన్ ఇచ్చామన్నారు. దాదాపు 85శాతం మేర పదవులు పాత కాంగ్రెస్‌కు చెందిన వారికే ఇచ్చామని, మిగతా 15శాతం మాత్రమే తనతో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఇచ్చామని తెలిపారు. రానున్న రోజుల్లో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా పార్టీ కోసం పని చేసిన వారికి అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలకుంట్ల లావణ్య- శిరీష్‌రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పార్టీ నాయకులు బెలిదె వెంకన్న, జగదీష్‌చందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మంతెన ఇంద్రసేనా రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి, బూర్ల శంకర్, మామిడాల లింగారెడ్డి, గాదె రమేష్, మేకల నరేందర్, అన్నం బ్రహ్మారెడ్డి, మారుజోడు రాంబాబు, రాజేష్‌నాయక్, తెల్లాకుల రామకృష్ణ, అంబటి కిషన్‌రాజ్, జీడి రమేష్, నీరటి ప్రభాకర్, గట్టు చేరాలు, సింగపురం వెంకటయ్య, చింత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో ఆ గ్రామం ఆదర్శం

ఒకే పల్లెలో 12 మందికి ఉపాధ్యాయ కొలువులు

కంబాలపల్లిలో వెల్లివిరుస్తున్న ఆనందం



డి.రమ, ఎం.రమేష్, ఆర్.రవి, టి.నవీన, ఎమ్డీ గౌస్, జె.శివ, వి.నవీన్, సీహెచ్.రమేష్, కె.వినయ్‌రెడ్డి, సీహెచ్.మౌనిక, ఎ.మహేందర్, ఎస్.ఉష

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ అక్టోబరు 11 : ప్రభుత్వం ఇటీవల నిర్వహించి, వెలువడించిన డీఎస్సీ-2024 ఫలితాల్లో ఆ గ్రామం జిల్లాలోనే ఆదర్శంగా నిలిచింది. మహబూబా బాద్ జిల్లాలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ), స్కూల్ అసి స్టెంట్, తెలుగు పండిట్, హిందీపండిట్, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు 376 ఉన్నాయి. వాటికి ఇటీవల నిర్వ హించిన డీఎస్సీ పరీక్షలో 362 పోస్టులను భర్తీ చేయగా, 14 పోస్టులు బ్యాక్‌లాగ్‌లో ఉన్నాయి. కాగా, మహబూ బాబాద్ మండలం కంబాలపల్లి గ్రామం నుంచి 32 మంది అభ్యర్థు లు ఉపాధ్యాయ ఉద్యోగం కోసం డీఎస్సీ పరీక్ష రాయగా, 12 మంది ఉద్యోగం సంపాదించారు. ఈనెల 9న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ-2024లో ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయగా వారిలో కంబాలపల్లి నుంచి ఎంపికైన 12 మంది అభ్యర్థులు కూడా నియామ కపత్రాలు అందుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఒకే గ్రామం నుంచి..

జిల్లాలోని మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన బీఎడ్, టీటీసీ పూర్తి చేసిన అభ్యర్థులు సెకండరీ గ్రేడ్ టీచర్స్, స్కూల్ అసిస్టెంట్, తెలుగుపండిట్ పోస్టులకు ఎంపికయ్యారు. డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎం పికవ్వడమే వారి ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అహోరాత్రులు నిద్రహారాలు మాని, పగలు రాత్రనకా అం దుకు సంబందించిన ప్రతీ అంశాన్ని కూలంకశంగా చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించి జిల్లాలోనే కంబాలపల్లి గ్రామాన్ని ఆదర్శంగా నిలపారనడంలో ఎలాంటి సందేహం లేదు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా వారి భవిష్యత్తులకు బంగారు బాటలు వేసుకున్న యువకులపై గ్రామంలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ఉద్యోగం సాధించిన అభ్యర్థులు వీరే...

మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన యువకులు డీఎస్సీ-2024 ఫలితాల్లో 12 మంది ఉద్యోగం సాదించారు. వీరిలో డి.రమ ఎస్ఏ (మ్యాథ్స్), ఎం. రమేష్ ఎస్ఏ (బయోసైన్స్), ఆర్.రవి తెలుగు పండిట్ పోస్టులకు ఎంపికయ్యారు. సెకండరీగ్రేడ్ టీచర్లుగా తుపాకుల నవీన, ఎమ్డీ.గౌస్, జె.శివ, వి.నవీన్, సీహెచ్.రమేష్, కె.వినయ్‌రెడ్డి, సీహెచ్.మౌనిక, ఎ. మహేందర్, ఎస్.ఉష ఎంపికయ్యారు.

ప్రమాణ స్వీకారం చేయకముందే రాజీనామా

జనగామ మార్కెట్ కమిటీ సెక్రటరీకి అందజేసిన డైరెక్టర్ బొందయ్య

వైస్ చైర్మన్ పదవి ఇవ్వకపోవడంతో నిర్ణయం



మార్కెట్ సెక్రటరీ భాస్కర్‌కు రాజీనామా పత్రాన్ని అందిస్తున్న కాసాని బొందయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 11: స్టేషన్‌ఘన్‌పూర్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం చేయకముందే మార్కెట్ డైరెక్టర్‌గా ఎంపికైన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాసాని బొందయ్య రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం మార్కెట్ సెక్రటరీకి రాజీనామా పత్రాన్ని అందించారు. వివరాల్లోకి వెళితే. మండలంలోని రాఘవపూర్‌కు చెందిన బొందయ్య టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర నాయకత్వంలో పని చేస్తున్నా డు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఘన్‌పూర్ వ్యసాయ మార్కెట్ చైర్మన్ పదవి కోసం ఇందిరతో ప్రయత్నాలు చేశారు. తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీనికి తోడు మార్కెట్ చైర్మన్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కావడంతో బొందయ్య నిరాశ చెందాడు.

చైర్మన్ పదవి కాకున్నా.. కనీసం వైస్ చైర్మన్ పదవి అయినా వస్తుందని అనుకున్న తరుణంలో ఆయనను మార్కెట్ డైరెక్టరుగా నియమిస్తూ ఈ నెల 9న ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చింది. దీంతో నిరాశ చెందిన బొందయ్య చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఆశించి చివరకు డైరెక్టర్ పదవిని చేపట్టడం సరికాదని భావించినట్లు సమాచారం. డైరెక్టర్ పదవి నిర్వహించలేనని, రాజీనామా చేస్తున్న ట్లు ప్రకటించి రాజీనామా పత్రాన్ని మార్కెట్ సెక్రటరీ జన్ను భాస్క ర్‌కు మార్కెట్ కార్యాలయంలో అందించారు. బొందయ్య రాజీనామా మండలంలో హాట్‌టాపిక్‌గా మారింది. సంబంధిత విషయమై మా ర్కెట్ సెక్రటరీని వివరణ కోరగా డైరెక్టర్ బొందయ్య తనకు రాజీ నామా పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. నిబంధనల మేరకు రాజీ నామా పత్రాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తానని తెలిపారు. కార్యక్ర మంలో నాయ కులు గుర్రం యాదగిరి, సింగపురం రాజు, కాసాని పవన్, నారగోని పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడాను

మరోసారి గెలిపించండి..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 11: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన నాటి నుంచి విద్యారంగం, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేశానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చెప్పారు. శుక్రవారం హనుమకొండలోని యూటీఎఫ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి వరంగల్ - నల్లగొండ- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మరోసారి అవకాశం కల్పిస్తున్న సంఘానికి, ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులందరికీ ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. తనను గెలిపిస్తే మరో ఐదేళ్లపాటు విద్యారంగ, టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో టైంటేబుల్ మార్పు, కేర్‌టేకర్ల నియామకం, కేజీబీవీ సిబ్బంది రెగ్యులరైజేషన్, వారికి కనీస వేతన స్కేలు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, పీఎస్‌హెచ్‌ఎం, ఎంఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవోల ప్రమోషన్ల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అంతకుముందు మాట్లాడిన యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి అలుగుబెల్లి నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్నే మరోసారి ఏకగ్రీవంగా ఖరారు చేశామన్నారు. నర్సిరెడ్డి లాంటి వాళ్లు శాసనమండలిలో ఉండటం వల్ల విద్యారంగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందన్నారు. తనకు కేటాయించిన అభివృద్ధి నిధులను విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు కేటాయించారన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వంలోనూ నర్సిరెడ్డి శాసనమండలిల్లో అనేక విద్యారంగ సమస్యలను ప్రాతినిథ్యం చేశారన్నారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలతోపాటు కొత్త ఉపాధ్యాయుల భర్తీలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఈసారి సైతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డినే గెలిపించుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్, కొప్పిశెట్టి సురేష్, తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ కుమార్ లోడి, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ నాయకులు ఆసనాల శ్రీనివాస్, టీఎస్‌ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కొండయ్య, మహేష్, కేయూ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు మధుకర్‌రావు, తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు విజయ్‌మోహన్, హరగోపాల్ యాదవ్, పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సుధాకర్, గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సంజీవయ్య, మల్లారెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సీతారాం, యూటీఎఫ్ నాయకులు సదానంద్, సోమశేఖర్, రంజిత్‌కుమార్, మల్లారెడ్డి, రవీందర్‌రాజు, రాజు, కుమార్, సుజన్‌ప్రసాద్, మురళీకృష్ణ, చంద్రశేఖర్‌రావు, వాసుదేవరెడ్డి, తిరుపతి, దామోదర్, కిరణ్‌కుమార్, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్‌ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 11 : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్‌డే)ను పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్‌ఫిలింకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్‌డే, పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21న వారోత్సవాలు నిర్వహించబడుతాయని చెప్పారు. ఈ పోటీలకు విద్యార్థులతో పాటు యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, విధుల్లో ప్రతిభ తెలిపే విధంగా ఉండే ఇటీవల తీసిన మూడు ఫోటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్‌ఫిలింను తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్‌ఫిలీం లోడ్ చేసిన పెన్‌డ్రైవ్, 10 ఇన్‌టు 8 సైజ్ ఫోటోలను పోలీస్ పీఆర్వోకు అందించాలన్నారు. మరిన్ని వివరాల కోసం సెల్ : 7702513469ను సంప్రదించాలన్నారు.

దివ్యాంగ బాలికకు వీల్‌చైర్ అందించిన ఎస్పీ



మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో దివ్యాంగురాలు కన్నబోయిన శ్రావ్యకు వీల్‌చైర్ అందజేస్తున్న ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రానికి చెందిన దివ్యాంగ బాలిక కన్నబోయిన శ్రావ్యకు ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ శుక్రవారం వీల్‌చైర్‌ను అందించారు. దివ్యాంగ బాలిక శ్రావ్య మహబూబాబాద్ పట్టణానికి చెందిన హోప్‌స్టెప్ ఫౌండేషన్ సంస్థను సంప్రదించడంతో వెంటనే దాతల సహకారంతో వీల్‌చైర్‌ను సమకూర్చి జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్, ఎస్పీ పీఆర్వో కుశాల్, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, ఫౌండేషన్ సభ్యులు దుగ్గి రమేష్, ధనుష్, దీక్షిత్ పాల్గొన్నారు.


వరంగల్ ఉర్సు గుట్ట వద్ద దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

దసరా వచ్చిందయ్యా..

- విజయదశమి వేడుకలకు రంగం సిద్ధం
- సరదా పండుగకు ముస్తాబైన ఉమ్మడి జిల్లా
- రావణాసుర వధ ఘట్టాలకు ఏర్పాట్లు పూర్తి
- ముస్తాబైన రంగలీల మైదానం, సిద్ధేశ్వరగుడి ప్రాంగణం
- దహనం కానున్న 50 అడుగుల ఎత్తైన రావణ విగ్రహాలు
- కొనుగోళ్లతో సందడిగా మారిన మార్కెట్లు

హనుమకొండ(ఆంధ్రజ్యోతి)/వరంగల్ కల్చరల్/జనగామ కల్చరల్/, మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 11 : విజయదశమి పర్వదినాన్ని శనివారం ఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సన్నద్ధం అవుతున్నారు. గురువారంతో బతుకమ్మ వేడుకలు ముగియడంతో ఇక దసరా సంబరాలకు రంగం సిద్ధమైంది. దసరా రోజున సాయంత్రం రావణ వధ ఘట్టాలను నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. వరంగల్‌లోని ఉర్సుగుట్ట, హనుమకొండ పద్మాక్షి గుట్టవద్ద పెద్ద ఎత్తున రావణాసుర వధ జరుగుతుంది. కాశీబుగ్గలో, రంగశాయిపేటలో, ఓసిటీతోపాటు నర్సంపేట, వర్ధన్నపేటతో పాటు మండల కేంద్రాల్లో రావణవధకు పూర్తి ఏర్పాట్లు చేశారు. దసరా రోజున సాయంత్రం శమీ (జమ్మి) వృక్షాన్ని పూజించి, సర్వాభీష్ట సిద్ధికి ప్రార్థించడం ప్రాచీన కాలం నుంచి అనుసరిస్తున్న సత్సాంప్రదాయం. అలాగే దసరా ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యతన ఇచ్చే పండుగ. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని రోజుకొక అలంకారంలో పూజించిన తర్వాత విజయదశమినాడు దసరా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడితో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాల్లో యుద్ధం చేసి ఆ రాక్షసుడిని వధించిన సందర్భంగా పదోరోజున ప్రజలంతా సంతోషంగా పండుగను జరుపుకునేదే విజయదశమి.

ఉర్సు రావణవధ

ఉర్సు రావణ వధ నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. 80 ఏళ్లగా ఇక్కడ రావణాసుర వధ జరుగుతోంది. ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించడానికి వరంగల్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి లక్ష మందికిపైగా ప్రజలు తరలివస్తారు. ఈసారి కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. సుమారు 50 అడుగుల ఎత్తైన రావణాసురుడి ప్రతిమను ఏర్పాటు చేయనున్నారు. తయారైన విగ్రహంలో బాణాసంచాను కూ ర్చుతారు. ఆ తర్వాత దీనిని తీసుకువెళ్లి ఉర్సుగుట్ట వద్ద ఎత్తైన వేదికపై నిలబెడతారు. రిమోట్ కంట్రోల్ ద్వారా బాణాసంచాను అంటించి దహనం చేస్తారు. రావణవధకన్నా ముందు గుట్టపైన కళ్లు మిరు మిట్లు గొలిపే రీతిలో వివిధ రకాల బాణా సంచాను సుమారు రెండు గంటల పాటు కాల్చు తారు. బాణా సంచా పేలుళ్ల ను తిలకించేం దుకు ప్రజలు ఎంతో ఓపికతో ఎదురుచూస్తారు. రావణవధ ఘట్టానికి ముందు ఆర్యసమా జానికి చెందిన ప్రతిని ధులు ఓం జెండాతో రామాలయం నుంచి ఊరేగింపుగా రావణవధ జరిగే ప్రాంతా నికి చేరుకుంటారు. రావణ వధ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా, మేయర్ గుండు సుధా రాణి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు అతిథులుగా హాజర వుతారు. భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రజల సౌక ర్యార్థం వరంగల్ నగర పాలక సంస్థ అన్ని సదుపాయాలను కల్పించింది. ఆ ప్రాంతాన్నంతా శుభ్రం చేసింది. రోడ్ల గుంతలను పూడ్చింది.

హనుమకొండలో..

హనుమకొండ పట్టణంలోని సిద్ధేశ్వర, పద్మాక్షి దేవాలయాల ప్రాంగణంలో రావణాసుర వధ, విజయదశమి ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వ హించేందుకు విజయదశమి వ్యవస్థాపక ఉత్సవ కమిటీ విస్తృ త ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మె ల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. 454 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వివిధ రకాలైన బాణా సంచాను కాల్చనున్నారు. హనుమకొండలో 34 ఏళ్లగా రావణాసుర వధ కార్యక్ర మాన్ని పెద్దఎత్తున నిర్వహి స్తున్నారు. ఈ ఘట్టాన్ని తిలగించేందుకు హనుమకొండతోపా టు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి లక్ష మందికిపైగా హాజరవుతారు. సాయంత్రం 4 గంటలకు వేయిస్తంభాలగుడి ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ ఇక్కడ ఆయుధ పూజ, జమ్మిపూజ నిర్వహి స్తారు. అనంతరం సాయంత్రం 7 గంటలకు రావణాసుర వధ కార్యక్రమం జరుగుతుంది. రవణాసుర వధ జరిగే ప్రాంతాన్నంత వరంగల్ నగర పాలక సంస్థ చదును చేసిం ది. చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేసింది. రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించింది. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రావుల సుదర్శన్, ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.

జమ్మిచెట్టును ఇలా..

పాండవులు అరణ్యవాసం ముగించుకుని అజ్ఞాతవాసానికి వెళ్తూ జమ్మిచెట్టు కొమ్మల మధ్య తమ ఆయుధాలను దాచి వెళ్లారని పురాణాలు చెబుతున్నాయి. వనవాసం నుంచి తిరిగి వచ్చిన తర్వాత అర్జునుడు జమ్మిచెట్టుపై దాచిన ఆయుధాలను తీసి పూజించి, ఉత్తర గోగ్రహణ యుద్ధం చేశాడని.. ఆ యుద్ధంలో శత్రువులను జయించి, విజయం పొందాడని చెబుతారు. ఆయుధాలకు రక్షణ కల్పించిన జమ్మిచెట్టును అప్పటి నుంచి పవిత్రంగా భావిస్తున్నారు. దశమిరోజున ప్రారంభించిన ఏ కార్యంలోనైనా విజయం సాధిస్తామని నమ్మకం. అందుకు గుర్తుగానే విజయదశమి రోజున దశమి వేడుకలు నిర్వహించిన అనంతరం జమ్మిచెట్టు వద్దకు చేరుకుని ఆకులను తెంపుకుంటారు. జమ్మిచెట్టుని శమివృక్షమని కూడ పిలుస్తారు. ప్రజలు తమ కోర్కెలను, ఆశలను ఒక కాగితంపై రాసి జమ్మిచెట్టుకు కట్టి శనిగపప్పు, బెల్లంతో తయారు చేసినా పూర్ణాన్ని ప్రసాదంగా సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. జమ్మి ఆకులను బంగారంగా స్వీకరించి పెద్దలకు పెట్టి వారి ఆశీర్వాదం తీసుకుంటారు.

పాలపిట్ట దర్శనం

పండుగనాడు పాలపిట్టను చూడడం ప్రత్యేకత. పాండవులు అరణ్య, అజ్ఞాతవాసాలను ముగించుకొని రాజ్యానికి తిరిగి వస్తుండగా పాలపిట్ట కనబడిందని, అప్పటినుంచి వారికి విజయాలు కలిగాయని, అది విజయదశమి రోజు కావడంతో ఆనాటి నుంచి దశమినాడు పాలపిట్టను చూడడం ఆనవాయితీగా వస్తున్నది. పాలపిట్ట శుభాలకు, విజయాలకు చిహ్నం. పండుగ రోజున ఈ పాలపిట్టను చూడడం ఎంతో అదృష్టంగా ప్రజలు భావి స్తారు. పాలపిట్టతో పాటు జమ్మి చెట్టు దర్శనం చేసుకోవడం ఈ రోజు మరో ప్రత్యేకత.

తెప్పోత్సవం

భద్రకాళి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం తెప్పోత్సవంతో ముగియనున్నాయి. విజయవాడ లోని దుర్గామల్లీశ్వరీ దేవాలయం తరహాలో ఇక్కడ భద్రకాళి చెరువులో కూడా అమ్మవారి తెప్పోత్సవం అత్యంత అవైభవో పేతంగా నిర్వహిస్తారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయి. ఉత్సవానికి తెప్ప సర్వాంగసుందరంగా ముస్తాబై చెరువులో తేలియాడుతూ సిద్ధంగా ఉంది. శనివారికి అమ్మ వారికి ఉదయం సామ్రాజ్య పట్టాభిషేకం, చక్రస్నానం అనంతరం ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఆ తర్వాత తెప్పో త్సవం జరుగుతుంది. అమ్మవారు నౌకాయానం చేస్తూ జరుపుకునే జలక్రీడోత్సవ విధిని తెప్పోత్సవం అంటారు. తెప్పోత్సవాన్ని జరుపుకొని తిరిగి వస్తున్న అమ్మవారిని దర్శించడంవల్ల ముక్తి కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

వేయిస్తంభాలగుడిలో..

హనుమకొండలోని వేయిస్తంభాల గుడిలో విజయదశమి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిం చేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న రుద్రేశ్వరీ దేవి విగ్రహం నిమజ్జనంతో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయి. ఉదయం నిత్యవిధి పూజల అనంతరం సాయంత్రం రుద్రేశ్వరీ దేవి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి పద్మాక్షిగుండలో నిమజ్జనం చేస్తారు.


ఆయుధపూజ

దసరా పండుగ రోజు నిర్వహించే ఆయుధపూజ చాలా విశిష్టమైనది, ఉద్యోగ వ్యాపారాల్లో స్థిరపడినవారు అస్త్రపూజ చేస్తారు. తమవృత్తికి సంబంధించిన సామాగ్రిని, ముఖ్యమైన పరికరాలను అమ్మవారి ఎదుట ఉంచి ఆయుధపూజ నిర్వహిస్తారు. వాహనాలకు, ఫ్యాక్టరీలలో, కర్మాగారాల్లో, వ్యాపార సంస్థల్లో పూజలు నిర్వహిస్తారు. పోలీసు స్టేషన్లలో ఆయుధ పూజను నిర్వహిస్తారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఆయుధ పూజ జరుగుతుంది.

మార్కెట్‌లో సందడి

విజయదశమి పురస్కరించుకొని కొనుగోలుదారులతో మారెట్లు సండిగా మారాయి. పండుగ వేళ పండ్లు, పూలు, తమలపాకులు, పలురకాల స్వీట్లకు డిమాండ్ పెరిగింది. ఆయా పట్టణాల్లో బంతి, చామంతి, గులాబీల విక్రయాలు జోరందుకున్నాయి. కిలో పూల ధర రూ.150నుంచి రూ.200 వరకు విక్రయిస్తున్నారు. 50 గ్రాముల చామంతి గులాబీలు రూ.50కు అమ్ముతున్నారు. వీటితోపాటు జమ్మి ఆకు, తదితర పూజా సామగ్రి ధరలు కూడా మండిపోతున్నాయి.

దసరా ఉత్సవాలకు సిద్ధమైన జనగామలోని బతుకమ్మ కుంట మైదానం



మహబూబాబాద్ గుమ్మడూరులోని ఖాళీస్థలంలో రావణవధ కోసం చేసిన ఏర్పాట్లు



అవయవదానంతో

పునర్జన్మ

సేవాదృక్పథంతో పనిచేస్తున్న వ్యక్తులు


నేత్రాలను సేకరిస్తున్న డాక్టర్లు

కాళోజీ జంక్షన్, అక్టోబరు 11 : అన్నదానం కడుపు నింపుతుంది. విద్యాదానం జీవితానికి సార్థకత చేకూరుస్తుంది. ఈ రెండింటి కంటే ముఖ్యంగా అవయవదానం మరో మనిషికి పునర్జన్మ నిస్తుంది. అందుకే అన్ని దానాల్లో అవయవదానం మిన్నగా భావిస్తారు. మనిషి మృతి చెందాక అతడి అవయవాలతో సుమారు పది మందికి ప్రాణదానం చేయవచ్చు. మనిషి మృతి చెందాక అవయవాల మార్పిడి గంటల్లో జరిగిపోవాలి. గుండె ఆగి హఠాత్తుగా చనిపోయిన వ్యక్తి శరీరం నుంచి గుండె, కళ్లను 6 నుంచి 24 గంటల లోపు సేకరించాలి. రోడ్డు ప్రమాదానికి గురై మరణించి డాక్టర్లు బ్రెయిన్ డెత్‌గా ధ్రువీకరించినప్పుడు వెంటిలేటర్ తొలగించే లోపు గుండెను సేకరించాలి. అలాగే కాలేయాన్ని 8 నుంచి 10 గంటల లోపు, మూత్రపిండాలను 24 గంటల్లోపు సేకరించవచ్చు. మనిషి బతికుండగానే కూడా అవయవాలను రక్త సంబంధీకులకు దానం చేయవచ్చు. మనిషి బతికుండగానే బంధుమిత్రులకు అవయవదానం చేయాలంటే మాత్రం ప్రభుత్వం నుంచి అనుమతి తప్పనిసరి అవుతుంది. ఆరోగ్య వంతులైన అన్ని వయసుల వారు అవయవదానం చేయడానికి అర్హులు. మరణానంతరం తన శరీర భాగాలు ఉపయోగించుకునేలా అంగీకారం తెలుపవచ్చు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆమోదంతో మృత శరీరంలోని అవయవాలను మార్పిడి కోసం సేకరిస్తారు. మరణానంతరం తమ శరీర దానానికి అంగీకరిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు తమ మరణానంతరం దేహాలను ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు అందజేసేందుకు కుటుంబ సభ్యులకు తెలుపుతున్నారు. అందుకు అంగీకార పత్రాలను అవయవదాన శరీర దాతల ఐక్య వేదిక ప్రతినిధులకు ఇస్తున్నారు. మనిషి మరణాంతరం దేహం కాల్చివేస్తే బూడిద, పూడిస్తే మట్టి పాలవుతుంది. వైద్య కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శరీర భాగాల ప్రయోగాల కోసం పార్థివ దేహాల అవసరం ఎంతగానో ఉంటుంది. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించడం అందరు బాధ్యతగా భావించాలి.

కమిటీలు

అవయవదాన కార్యక్రమ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్‌గా ఈశ్వరలింగం, కో కన్వీనర్లుగా దాసరి ప్రసాదరావు, చల్లా రామ్‌చరణ్ వ్యవహరిస్తున్నారు. వరంగల్ జిల్లాకు చెందిన కొన్‌రెడ్డి మల్లారెడ్డి రాష్ట్ర కోఆర్డినేటర్‌గా పని చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం వరంగల్ కేంద్రంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కొన్‌రెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, రాజమౌళి, ఇంజనీర్ రవీందర్, ప్రధాన కార్యదర్శి కరేటి శంకర్‌రావు యాదవ్, వివిధ స్వచ్ఛంద సంస్థలతో కలిసి అవయవదానంపై అవగాహన కల్పిస్తున్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల అనుమతితో మృతదేహాలను కాకతీయ మెడికల్ కళాశాలకు అందిస్తున్నారు.

122 మృదేహాలను కేఎంసీకి అప్పగించాం..



- కొన్‌రెడ్డి మల్లారెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అవయవ దాతల అసొసియేషన్ అధ్యక్షుడు

ఇంత వరకు మా అసోసియేషన్ ఆధ్వర్యంలో 300కు పైగా నేత్ర దానాలు, 122 మృతదేహ దానాలు, 90 అవయవ దానాలు చేయించాం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అవయవదాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇటీవల భూపాలపల్లి జిల్లా అవయవ శరీరదాతల సంఘం కన్వీనర్‌గా కామిడి సతీష్‌రెడ్డిని నియమించాం. అక్కడ ఆయన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.

సంతలు లేక చింతలు

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్థలాల కొరత
- కొత్తగా 60 సంతల ఏర్పాటుకు నిర్ణయం
- ఒక్కటి కూడా ఏర్పాటు కాని వైనం
- ఇబ్బందులు పడుతున్న కొనుగోలుదారులు, రైతులు

హనుమకొండ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరిన్ని సంతల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా స్థలాలు సమకూర్చడంలో జరుగుతున్న జాప్యం వల్ల అవి కార్య రూపం దాల్చడం లేదు. హనుమకొండ, వరంగల్ జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొత్తగా 60 సంతాలను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్నవాటిని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. రెండేళ్లవుతున్నా వీటిలో ఇప్పటి వరకు ఒక్కటి కూడా ఏర్పాటు కాలేదు. పాత సంతల్లో మౌలిక సదుపాయాల కల్పన కూడా జరగలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత దీనిపై దృష్టి సారించింది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద అందుబాటులో ఉన్న నిధులను వాడుకోవడం ద్వారా కొత్త సంతల ఏర్పాటుకు, ప్రస్తుతం ఉన్న సంతల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రస్తుతం గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు లేవు. స్పెషల్ ఆఫీసర్ల పాలన సాగుతోంది. దీంతో సంతల ఏర్పాటుకు అధికారులు పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు స్థలాల కొరత కూడా సంతల ఏర్పాటుకు, ఉన్నవాటి విస్తరణకు అడ్డంకిగా మారింది. దీంతో ప్రజలు నిత్యావసర వస్తువుల కొనుగోలుకు మండల కేంద్రాలకు, లేదా జిల్లా కేంద్రాలకు రావలసి వస్తోంది. స్థానికంగా ఉండే దుకాణాల్లో రేట్లు అధికంగా ఉండడంతో సామాన్యులు కొనలేకపోతున్నారు.

సంతలు లేక్క చింతలు

సాధారణంగా వారంతపు సంతలు ప్రతీ మండల కేంద్రంలోనూ, పెద్ద గ్రామాలు, మారుమూల ప్రాంతాల్లో నిర్వహిస్తుంటారు. దీని కోసం ఆయా గ్రామ పంచాయతీలు, ఆయా మున్సిపాలిటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులకు అనువుగా ఉండేందుకు ఓ విశాలమైన స్థలం కేటాయిస్తారు. తద్వారా ఆయా శాఖలకు ఆర్థికంగా కొద్ది మొత్తంలో ఆదాయం సమకూరుతుంది. అదే విధంగా ఆయా ప్రాంతాల ప్రజలకు అనువైన ధరల్లో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు దొరుకుతాయి. పశువుల సంతల్లో రైతులు తమకు కావలసిన పశువులను కొనుగోలు చేయవచ్చు. ఇది మన ప్రాచీన కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న తీరు. కానీ ఉమ్మడి జిల్లాలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సంతల ఏర్పాటుపై దృష్టి సారించాలని ఆదేశించినా అధికారుల్లో పెద్దగా స్పందన లేదు.

నిధులున్నా..

ఎకరా విస్తీర్ణంలో సంత ప్రారంభానికి స్థలం అవసరం ఉండగా, అందులో 20 దుకాణాలు, (స్టాల్స్), తాగునీటి సదుపాయం, ప్లాట్ ఫామ్, వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తారు. ఇందుకోసం సుమారు ఒక్కో సంతకు రూ.12లక్షలను వెచ్చిస్తారు. మొత్తంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్తగా 60 సంతలను ఒకేసారి ఏర్పాటు చేయాలని భావించినా అది సాధ్యం కావడం లేదు. స్థలాలు దొరకపోవడంతో పంచాయతీ అధికారులు చేతులెత్తేస్తున్నారు. తొలి దశలో స్థలం లభించిన చోట సంతలను ఏర్పాటు చేయాలని అనుకున్నా.. అది కూడా ఆచరణకు నోచుకోవడం లేదు. సంతల ఏర్పాటు అవసరాన్ని సర్పంచులు, ప్రాదేశిక సభ్యులకు, ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు తగిన చొరవ చూపడం లేదు. సంతల ఆవశ్యకతలను తెలిసేలా ప్రచారం చేస్తే గ్రామాల్లో స్థలం ఇవ్వడానికి దాతలు ముందుకు వచ్చే అవకాశం ఉన్నా దానిని అధికారులు వినియోగించడం లేదు.



స్పందనేదీ?

కొత్త సంతల ఏర్పాటును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ)కు అప్పగించారు. ఈ సంస్థ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిధులను ఖర్చు చేస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు కొన్నిటినైనా ఏర్పాటు చేయాలని ఆరు జిల్లాల్లోని డీఆర్‌డీఏ సంస్థలు ప్రయత్నిస్తున్నా ఆశించినా ఫలితం కనిపించడం లేదు. సంతల ఏర్పాటుకు ఎకరం స్థలం కోసం గ్రామపంచాయతీలకు లేఖలు రాసినా స్పందన లేదు. స్థలాలు లేవన్న జవాబే అధికారుల నుంచి వస్తోంది. శ్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులకే స్థలాలు దొరక్క అవస్థలు పడుతున్న నేపథ్యంలో సంతలకెక్కడ సమకూర్చేదని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు.

వసతులు లేక..

ప్రస్తుతం ఉన్న సంతలను అభివృద్ధి చేసేందుకు కూడా ప్రభుత్వం నిశ్చయించింది. ఈసంతాల్లో చాలావరకు ప్రధాన రోడ్లపైనే కొనసాగిస్తున్నారు. దీని వల్ల తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సంతల వద్ద తాగడానికి మంచి నీళ్లు కూడా ఉండడం లేదు. ఆయా సంతల్లో మౌలిక వసతుల కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు ఉపాధి నిధులు కేటాయించాలని సూచించింది. 30 దుకాణాలు అంతకన్నా ఎక్కువ ఉన్న సంతల్లో మౌలిక సదుపాయాలకు రూ. 15 లక్షలు కేటాయిస్తారు. ఇందులో ఉపాధి నిధులు రూ.10లక్షలు కాగా, గ్రామపంచాయతీల వాటా రూ.5లక్షలు. 20దుకాణాల వరకు ఉండే సంతలకు రూ.12.25 లక్షలు వెచ్చిస్తారు. ఇందులో ఉపాధి నిధులు రూ.9లక్షలు. గ్రామ పంచాయతీ వాటా రూ.3.25 లక్షలు. ఈ నిధులతో సంతల్లో నీటి వసతి, మూత్రశాలలు, కూరగాయల వ్యర్థాలను వేసేందుకు డంపింగ్ యార్డులు కల్పిస్తారు. వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేస్తారు. ఆసక్తి చూపే పంచాయతీలు తమ వాటా ధనాన్ని చెల్లిస్తే ఉపాధి నిధులు మంజూరు అవుతాయి. గ్రామాల్లో సంతల స్థలం అర ఎకరం వరకు తప్పనిసరిగా ఉండాలన్న నిధులను విధించారు. ఈఅవకాశాన్ని కూడా గ్రామ పంచాయతీలు పూర్తి స్థాయిలో వాడుకోవడం లేదు. తమ వంతు వాటా ధనాన్ని సమకూర్చడానికి ముందుకు రావడం లేదు. దీనితో సంతల్లో మౌలిక సదుపాయాలు లేక కొనుగోలు దారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళల అవస్థలు వర్ణనాతీతం.

ఆర్టీసీ కార్మికుల అరిగోస..

- అదనపు డ్యూటీలతో అనారోగ్యం
- మహాలక్ష్మి పథకంతో అధిక పనిభారం
- సిక్ లీవులు ఇవ్వకపోవడంతో ఆందోళన
- పట్టించుకోని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు

బాలసముద్రం, అక్టోబరు 11: వరంగల్ రీజినల్ పరిధిలోని ఆర్టీసీ కార్మికులు ఎవరిని కదిలించినా కన్నీరు పెట్టుకుంటున్నారు. అదనపు డ్యూటీలు వేస్తూ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. రీజినల్ పరిధిలోని 9 డిపోలు పరకాల, భూపాలపల్లి, నర్సంపేట, తొర్రూరు, మహబూబాబాద్, జనగాం, వరంగల్ -1, వరంగల్ -2, హనుమకొండ డిపో పరిధిలోని విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు సమస్యలతో సతమతమవుతున్నారు. డిపోలో 100 మంది సిబ్బందికి 30 మందికి పైగా రోజువారి అదనపు డ్యూటీలు వేస్తున్నట్లు వారు చెబుతున్నారు. డ్రైవర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు 8 గంటల డ్యూటీ చేసి ఇంటికి వెళ్లవలసి ఉండగా సిబ్బంది కొరత కారణంగా డ్రైవర్లకు వెనువెంటనే డ్యూటీలు కేటాయించడంతో పని ఒత్తిడి ఒకవైపు.. మరోవైపు నిద్ర లేక అనారోగ్యాలకు గురవుతున్నట్లు చెబుతున్నారు.

మహాలక్ష్మితో మరింత పని ఒత్తిడి

ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వం కల్పించడంతో ఉన్న బస్సులు సరిపోకపోవడంతో కొద్ది బస్సులనే ఎక్కువ రూట్లలో సిబ్బందికి డ్యూటీలు వేసి పని ఒత్తిడి పెంచుతున్నట్లు కార్మికులు వాపోతున్నారు. బస్సులో ఎక్కువమంది మహిళా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారన్నారు. ఆర్టీసీ ఎం.డి. ప్రతీ డిపో నుంచి లక్ష్యే లక్ష్యంగా టార్గెట్లు పెట్టడంతో డిపో మేనేజర్ల సూచనలతో ఒకవైపు అదనపు డ్యూటీలు చేస్తూ టార్గెట్ల కోసం ఆర్టీసీ సిబ్బందిపై పని ఒత్తిడి పెంచుతున్నట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అనారోగ్యంతో విధులు

అదనపు డ్యూటీలు చేసి కండక్టర్లు, డ్రైవర్లు అనారోగ్యాలకు గురవుతున్నారు. లీవ్‌లు ఇవ్వకపోవడంతో వరంగల్ రీజినల్ పరిధిలోని హనుమకొండ డిపోలో పనిచేస్తున్న ఓ మహిళా కండక్టర్ విధుల్లో ఉండగానే కళ్లుతిరిగి పడిపోయినట్లు తెలిపారు. వెంటనే ఆ మహిళా కండక్టర్‌ను హనుమకొండ బస్టాండ్‌లో ఉన్న డిస్పెన్సరీలో చికిత్స అందించి పంపించారు. పూర్తిగా కోలుకోకుండానే డ్యూటీ చేయాలని అధికారులు ఒత్తిడి చేసినట్లు కండక్టర్ కన్నీటి పర్యంతమయ్యారు. కొందరు 25 నుంచి 35 ఏళ్ల సర్వీసు కలిగిన డ్రైవర్లు, కండక్టర్లు అనారోగ్యంతో సిక్ లీవ్‌లు అడిగితే సంబంధించిన డిపో మేనేజర్ పర్మిషన్ ఉంటేనే సిక్ లీవ్ ఇస్తామని, లేకుంటే లీవ్ ఇవ్వమని సదరు వైద్యాధికారి చెబుతున్నట్లు కార్మికులు వాపోతున్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని అనారోగ్యంతోనే విధులు నిర్వర్తించాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సిబ్బంది కొరత లేకుండా ఆర్టీసీలో రిక్రూట్‌మెంట్ చేసుకొని అనారోగ్యంతో ఉన్న ఆర్టీసీ కార్మికులకు సిక్ లీవ్‌లు ఇవ్వాలని, మహిళలకు అదనపు డ్యూటీలు ఇవ్వకుండా ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వరంగల్ రీజినల్‌లో డ్రైవర్లు, కండక్టర్లు

హనుమకొండ డిపోలో డ్రైవర్లు 171, కండక్టర్లు 258. జనగామ డిపోలో 160 మంది డ్రైవర్లు, కండక్టర్లు 207. మహబూబాబాద్ డిపోలో డ్రైవర్లు 82, కండక్టర్లు 114. నర్సంపేట డిపోలో డ్రైవర్లు 118, కండక్టర్లు 171. పరకాల డిపోలో డ్రైవర్లు 90, కండక్టర్లు 137. తొర్రూరు డిపోలో డ్రైవర్లు 131, కండక్టర్లు 170. వరంగల్ -1 డిపోలో డ్రైవర్లు 200, కండక్టర్లు 152. వరంగల్ -2 డిపోలో డ్రైవర్లు 190, కండక్టర్లు 159. భూపాలపల్లి డిపోలో డ్రైవర్లు 125, కండక్టర్లు 146 మంది పనిచేస్తున్నారు. ఇందులో ప్రతీ రోజు 30 నుంచి 40 మంది వరకు వివిధ అనారోగ్యాలతో లీవ్‌లలో ఉంటున్నారు. ఉన్న సిబ్బందితో అదనపు డ్యూటీలను విధిస్తూ వారికి పనిభారం పెంచి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వాపోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మహిళల నుంచి మంచిపేరు వస్తున్నా.. కార్మికులకు మాత్రం పని ఒత్తిడితో ఇబ్బందులకు గురి చేస్తుందని సిబ్బంది కన్నీరు పెట్టుకుంటున్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- రాష్ట్ర ఆరోగ్య శాఖ సంచాలకుడు బి.రవీందర్ నాయక్

వరంగల్ మెడికల్, అక్టోబరు 11: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని అందుకోసం డాక్టర్లు, సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ సంచాలకుడు బి.రవీందర్ నాయక్ తెలిపారు. శుక్రవారం హనుమకొండ పోచమ్మకుంటలోని పట్టణ ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి అందుతున్న సేవలను, అలాగే వివిధ కార్యక్రమాల అమలుతీరును సమీక్షించారు. పోచమ్మకుంట పరిధిలో ఈ యేడు నమోదైన డెంగీ, మలేరియా, ఇతర వ్యాధుల వివరాలను, జ్వర సర్వే, వైద్య శిబిరాల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణ, ఎన్‌సీడీ, టీబీ తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి లక్ష్యాలను సాధించిన ప్రగతిని పరిశీలించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కె.లలితాదేవి, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ టి.మదన్‌మోహన్‌రావు, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ పి.హరిత పాల్గొన్నారు.



మహిషాసుర మర్ధినిగా భద్రకాళి

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. భక్తులకు ఆలయ ఈవో శేషు భారతి ఇబ్బందులు ఎదురు కాకుండా ఏర్పాట్లను పర్యవే క్షించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, కూచన హరినాథ్, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

నేడు అమ్మవారి మహాదర్శనం

విజయదశమి, దసరా సందర్భంగా భద్రకాళి అమ్మవారి దర్శనం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు మహాదర్శనం ఏర్పాటు చేశారు. సాయంత్రం భద్ర తటాకంపై అమ్మవారిని హంసవాహనంపై ఊరేగిస్తారు. ఈ సందర్భంగా తెప్పోత్సవం, చక్రస్నానం కార్యక్రమాలు నిర్వహించబడునని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.

దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడకూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరఫున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తునారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా



బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షీ చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: **K. Srinivas.** Ph. No. (0870) 2100480/84, RNI No:APTEL/2003/9741, **Managing Director : Vemuri Radha Krishna** Founder: K.L.N.Prasad.


people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA RELEASE BY
SRI TIRUMALA TIRUPATI VENKATESWARA FILMS
MACHO STAR GOPICHAND IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS
TELUGU